
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

ఖమ్మం 16

బుధవారం 3 జనవరి 2018

మంగళవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 32 । కనిష్ఠం 17



కలెక్టర్ లోకేష్‌కు అదనపు బాధ్యతలు



- మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ పరిపాలనాధికారిగా నియామకం

14



రేషన్‌దుకాణాల్లో ఈ-పోస్ మిషన్ల పనితీరును పరిశీలిస్తున్న జేసీ వినయ్‌కృష్ణారెడ్డి

రేషన్‌దుకాణాల్లో బయోమెట్రిక్

- ఈ-పోస్‌ను ప్రారంభించిన జేసీ వినయ్‌కృష్ణారెడ్డి
- వాస్తవ వినియోగదారులకే రేషన్ సరుకులందాలి: జేసీ

14

మారిందేమీ లేదు..

- ఎమ్మెల్యే మదన్‌లాల్ దత్తత గ్రామంలో సమస్యల తిష్ట
- అవస్థలు పడుతున్న తనికెళ్ల వాసులు



గంగెడ్లపాడు కాలనీలో అంతర్గత రహదారుల పరిస్థితి

8

భద్రాద్రి రామయ్యకు.. రాపత్తుసేవ

- కన్నులపండువగా వేడుక

16



అన్నింటికీ నో..!

'కొండనాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిపోయి నట్టుంది' ఖమ్మం కార్పొరేషన్‌లో పాలన తీరు.. ఇప్పటికే పాలకవర్గం సమన్వయ లోపంతో సతమవుతుండగా.. కొంత కాలంగా అధికార యంత్రాంగం పనితీరు జనానికి చుక్కలు చూపిస్తోంది. ఖమ్మం నగర పాలకంగా మారిన తరువాత ఐఏఎస్ పాలనలోకి వెళితే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని భావించారు. కానీ వాస్తవం అందుకు విరుద్ధంగా ఉందన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. ఏ పనికోసం దరఖాస్తు చేసినా తిరస్కరణకు గురవుతుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. చివరికి జనన, మరణ ధ్రువీ కరణ పత్రాలు పొందలేకపోతు న్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ఖమ్మం కార్పొరేషన్

- 400భవన నిర్మాణాలకు అనుమతి నిరాకరణ
- మ్యుటేషన్ దరఖాస్తులూ తిరస్కరణ
- జనన, మరణ ధ్రువీకరణాల పరిస్థితీ అంతే...
- దరఖాస్తు చేయాలంటేనే బెంబేలెత్తుతున్న జనం
- ఖమ్మం కార్పొరేషన్ పనితీరుపై సర్వత్రా చర్చ

14



ఇక నిగ్గుతేల్చేదిక్కడే

నాటుగా నేరాలు చేయడం పాత పద్ధతి. ఇప్పుడంతా నీటు గానే! ఒక్క ఆధారం కూడా దొరక్కుండా ఫినిష్ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పోలీసులు చేసే చివరి ప్రయత్నం ఫోరెన్సిక్ బృందాన్ని ఆశ్రయించడం. ఆధారాలు సేకరించే క్లూస్ టీం.. వాటిని హైదరాబాద్ తీసుకెళ్లి, పరిశీలించి, రిపోర్టు తయారు చేసి, దాన్ని జిల్లాకు పంపేసరికి తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో.. జిల్లాలోనే ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది.

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం

- ఖమ్మంలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటుకు నిర్ణయం
- రూ.50 లక్షలు కేటాయించిన ప్రభుత్వం
- ల్యాబ్‌లో ఎస్పీ, ఏఎస్పీ కేడర్ అధికారులు
- స్థల సేకరణలో అధికారులు

14

నాగార్జున సాగర్ డ్యాం సమీపంలో నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్న అధికారులు



ప్రతీ నీటిబొట్టూ లెక్కే..!

- సాగర్‌నీటి వినియోగంపై లెక్కలకు సిద్ధం
- నేటినుంచి ఐదు రోజులు పర్యటించనున్న కేంద్ర జలవనరుల సంఘం

6

జీవోటీ, ఈవోటీ ఉత్తీర్ణులైతేనే 24ఏళ్ల స్కేలు

బోనకల్, జనవరి 2: సెకండరీ గ్రేడు టీచర్లుగా పనిచేస్తున్న వారు 24సంవత్సరాల స్కేలు పొందడానికి గాను తప్పనిసరిగా డిపార్టుమెంటు పరీక్షలయిన జీవోటీ, ఈవోటీలలో ఉత్తీర్ణతపొంది ఉండాలని జీ.వో ఎంఎస్ నెం.93, తేదీ. 3-4-2010ప్రకారం స్పష్టం చేశారు. ఎస్‌జీటీలు 50సంవత్సరాలు దాటినప్పటికి ఈ స్కేలు పొందడానికి మాత్రం డిపార్టుమెంట్ పరీక్షలు పాసవ్వాలి. స్కూల్ అసిస్టెంట్‌లు కూడా 12సంవత్సరాల ప్రమోషన్ స్కేలు పొందడానికి ఈవోటీ, జీవోటీ పరీక్షలు ఉత్తీర్ణత పొందాలి. పాఠశాలల్లో త్రీఆర్స్ అమలు తీరుపై రాష్ట్ర పర్యవేక్షక బృందాలు ఈ నెల3 నుంచి 9వరకు పరిశీలించే విధంగా రాష్ట్ర విద్యాశాఖ నుంచి ఆర్‌సీనెం.471, తేదీ. 29-12-2017 ద్వారా తగు ఉత్తర్వులు జారీ చేయడంతో ఉపాధ్యాయులు రికార్డులు సిద్ధం చేసుకోనే పనిలో నిమగ్నమయ్యారు. ప్రారంభ, తుది పరీక్షలలో వచ్చిన మార్కులతో పాటు పాఠశాలల్లో రికార్డులను పకడ్బందీగా సిద్ధం చేస్తున్నారు.



ప్రశాంత జీవనానికి పంచక్రియలు

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 2: జీవితం ప్రశాంతంగా, ఆనందంగా సాగిపోవాలనే ప్రతి ఒక్కరు కోరుకుంటారు. ఆలాంటి జీవితాన్ని ఆదర్శవంతంగా కొనసాగించడానికి పంచక్రియలను అనుసరించాలని శాస్త్రం చెబుతోంది. ఉపాసన, ఉత్సవం, అహింస, తీర్థయాత్ర, సంస్కరం అనేవి పంచక్రియలు. నియమ నిష్ఠలను పాటిస్తూ సంప్రదాయాన్ని గౌరవిస్తూ అనుదినం భగవంతుడిని ఆరాధించాలని 'ఉపాసన' చెబుతోంది. చక్కని కుటుంబ వాతావరణాన్ని కలిగి ఉండి, పండుగ సందర్భాల్లో జరిగే వేడుకల్లోను, దైవ సంబంధమైన ఉత్సవాల్లోను భక్తితో పాల్గొనాలని 'ఉత్సవం' స్పష్టం చేస్తోంది. ఇక ఇతరులకు ఏ విధంగాను కష్టాన్ని కలిగించకుండా, ఎలాంటి కారణం చేతను వాళ్లను హింసించకుండా నడుచుకోవాలని 'అహింసా' విధానం తెలియజేస్తుంది. బరువు బాధ్యతల పేరుతో భగవంఉడిని దర్శించడం, సేవించడం మరిచిపోకూడదని చెప్పడానికే 'తీర్థయాత్రలు' ఉద్దేశించారు. ఇక పుట్టుక నుంచి మరణం వరకూ ఆచార వ్యవహారాల పేరుతో పూర్వీకుల నుంచి సంక్రమించిన పద్ధతులను పాటిచడమే 'సంస్కారం.'



నా లక్ష్యం ఐపీఎస్..

8 కడారి ప్రసాద్, ఎస్ఐ, చంద్రుగొండ

● చంద్రుగొండ



చదువుల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ఉపాధ్యాయ వృత్తిలో రాణించాడా యువకుడు. సమాజ సేవ చేయాలని తపించాడు. తన కల సాకారం కావడానికి పోలీస్ శాఖనే వేదికగా చేసుకోవానుకున్నాడు. దీక్షతో ఎస్ఐగా ఉద్యోగం సాధించాడు. ఆయనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ ఎస్ఐ కడారి ప్రసాద్. 'ఆంధ్రజ్యోతి' ఆత్మీయంగా పలకరించగా పలు విషయాలను పంచుకున్నారు. ఆ సంగతులు ఆయన మాటల్లోనే...

కుటుంబ నేపథ్యం

మాది కరీంనగర్ జిల్లాలోని కోహెడ మండలకేంద్రం. నాన్న కడారి జార్జి, అమ్మ స్వరూపారాణి. మొత్తం ఐదుగురు సంతానంలో నేనే పెద్దోడిని. ఇద్దరు చెల్లెల్లు, ఇద్దరు తమ్ముళ్లున్నారు. నాన్న జైలు సూపరింటెండెంట్‌గా రిటైరయ్యారు.

విద్యార్హతలు

కరీంనగర్‌లో ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ వరకు చదివా. కాకతీయ వర్సిటీ క్యాంపస్‌లో పీజీ (ఎమ్మెస్సీ జువాలజీ) పూర్తిచేశా. చదువుల్లో మొదటి తరగతి నుంచి నాది ఫస్ట్ ర్యాంకే. పీజీ అనంతరం ప్రైవేట్ కళాశాలలో కొంత కాలం లెక్చరర్‌గా బోధించా. అనంతరం 2010లో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం వచ్చింది. 2012లో ఎస్ఐ పరీక్షలు రాసి ఉద్యోగం సాధించా. ఆరు నెలలు ప్రొహిబిషనరీగా పనిచేసి ఖమ్మం జిల్లాలోని ముదిగొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెంలో పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టా.

అలవాట్లు.

నాకు పుస్తకాలు చదవడం ఎంతో ఇష్టం. పాఠశాల, కళాశాల స్థాయిలో పుస్తకాలు ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ లాంటి పోటీల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. విశ్వవిద్యాలయ స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీల్లో, జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించా.

కలెక్టర్‌నవుతా..

గ్రూప్స్ సివిల్స్ రాస్తూ... ఐఏఎస్ సాధించాలనేది నా ప్రధాన లక్ష్యం. సమాజ సేవ, గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేసి అభివృద్ధికి పాటుపడాలనేది నా కోరిక. పేద విద్యార్థులకు చదువు చెప్పడం, పాఠశాల, కళాశాల విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. దీనికోసం యువత ముందుకు రావాలి. పల్లెల్లోని యువత భావిభారతం కోసం కృషిచేయాలి. తమతో పాటు స్నేహితులను ప్రోత్సహించి విజయంసాధించాలి.

కరాటేలో దూసుకుపోతున్న కటారి మేఘన

అంతర్జాతీయ పోటీలకు అర్హత

ఐపీఎస్ సాధించాలనే లక్ష్యం

బరిలోకి దిగితే విజయం తనదే

పట్టుమని పదేళ్లు కూడా నిండని చిన్నారి కరాటేలో రాటుదేలింది. మెరుపువేగంతో దాడి చేసి ప్రత్యర్థిని మట్టి కరిపిస్తోంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న ఆరేళ్ల చిన్నారి కటారి మేఘన కరాటేలో ప్రతిభ కనబరుస్తోంది. అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన ఈ బుల్లి కరాటే ఫైటర్‌పై ప్రత్యేక కథనం..

● సత్తుపల్లి రూరల్


మేఘన

చిచ్చర పిడుగు

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామానికి చెందిన కటారి రాము, శైలజ దంపతుల ఏకైక కుమార్తె మేఘన. ఆడపిల్ల కావడంతో తండ్రి రాము ఆత్మరక్షణ కోసం కరాటేలో శిక్షణ ఇప్పించారు. నాలుగు నెలల క్రితం పెనుబల్లికి చెందిన కరాటే శిక్షకుడు శ్రీకాంత్ వద్ద చేర్పించారు. మొదటి వారంలోనే శిక్షణలో ప్రతిభ కనబర్చడంతో శ్రీకాంత్ మేఘనపై ప్రత్యేక దృష్టి సారించి మెలుకువలను నేర్పించారు. అతి తక్కువ కాలంలో వివిధ కరాటే పోటీల్లో పాల్గొని బంగారం, వెండి పతకాలను సొంతం చేసుకుంది.





కుటుంబ నేపథ్యం

మేఘన పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబంలో జన్మించింది. తండ్రి కటారి రాము ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తల్లి శైలజ వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నారు. ఒక్కతే కూతురు కావడంతో తనను బాగా చదివించాలని నిర్ణంచి తాము కష్టపడి మేఘనను ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. ప్రతి రోజు తండ్రి ఆటో తోలుకునేందుకు వెళ్లేటప్పుడు తనతో పాటు మేఘనను పెనుబల్లికి తీసుకువెళ్లి కరాటే మాస్టర్ శ్రీకాంత్ వద్ద ప్రత్యేక శిక్షణ ఇప్పించేవారు.


శిక్షణ పొందుతున్న మేఘన

స్కూల్ యాజమాన్యం చేయూత

మేఘన ప్రతిభను గుర్తించిన సత్తుపల్లి మిలీనియం పాఠశాల యాజమాన్యం పదో తరగతి వరకు చిన్నారి మేఘనకు తమ పాఠశాలలో 50శాతం ఫీజు రాయితీ ఇస్తామన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ పి.చంద్రకళ చిన్న వయసులోనే అత్యంత ప్రతిభ కనభరిస్తున్న మేఘనను అభినందించారు. తమ ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు.

ఐపీఎస్ చేయాలన్నదే నా కల
- కటారి రాము, తండ్రి




నా కూతుర్ని ఐపీఎస్‌గా చూడలన్నదే నా లక్ష్యం. చదువు, కరాటేలో ప్రతిభ కనభరచడం చాలా సంతోషంగా ఉంది.

చురుకైన అమ్మాయి
శ్రీకాంత్, కరాటే మాస్టర్



మేఘనకు ఒకసారి చెప్పితే చాలు కరాటే మేళుకువల్ని వెంటనే నేర్చుకుంటుంది. నేను నా 15ఏళ్ల శిక్షణలో మేఘన లాంటి వండర్ కిడ్‌ను చూడలేదు. మున్ముందు ఎన్నో పతకాలు సాధించి పెట్టి తన గురువైన నాకు మంచి పేరు తీసుకోస్తుందని నా నమ్మకం.

ఫీజు రాయితీ ఇస్తాం
పోట్రు నాగేశ్వరరావు, కరస్పాండెంట్



మేఘన కరాటేలో చూపించిన ప్రతిభను అభినందిస్తూ పదో తరగతి వరకు ఫీజులో రాయితీ ఇవ్వాలని నిర్ణయించాం.

మూడు నెలల్లోనే ఎన్నో పతకాలు

శిక్షణలో చేరిన మూడు నెలల్లోనే వివిధ రాష్ట్రాల్లో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలను సాధించింది. ఈ ఏడాది టైగర్ కరాటే అసోసియేషన్ పెనుబల్లిలోని సప్తపది ఆడిటోరియంలో నిర్వహించిన ద్వితీయ నేషనల్ కరాటే పోటీల్లో పాల్గొని (కటా విభాగంలో) ద్వితీయ స్థానంలో నిలిచింది. గోవాలో జరిగిన ఆల్ ఇండియా డబ్ల్యూఎఫ్ఎస్‌కేవో కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని కటా, కుమిట్ విభాగాల్లో బంగారు, వెండి పతకాలను సాధించింది. సందేశ్ కరాటే అకాడమీ ఖమ్మంలో నిర్వహించిన నాలుగో అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలను సాధించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముంబైలో జరిగే డబ్ల్యూఎఫ్ఎస్‌కేవో అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించింది.

విద్యుత్ ఉద్యోగులకు 'కొత్త' కానుక

8 **ఇంక్రిమెంట్ ప్రకటించిన సీఎం కేసీఆర్**

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి 2: విద్యుత్ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ నూతన సంవత్సర కానుకను అందించారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను అందించటంలో విజయం సాధించేందుకు కృషిచేసిన ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ప్రకటించి.. వారికృషికి తగ్గఫలితాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అందించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 24గంటల విద్యుత్ ప్రభుత్వం కావటం, దాన్ని విజయవంతం చేస్తూ.. ప్రతిపక్షాల నోళ్ల మూయించటంతోపాటు యావత్ తెలంగాణ రాష్ట్ర రైతుల దృష్టిలో సీఎం దేవుడయ్యాడని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని అనతికాలంలో పూర్తిచేసిన ఉద్యోగులకు బహుమానమే ఇంక్రిమెంట్. తెలంగాణ ఏర్పడితే అంధకారంలో కూరుకుపోతుందన్న వారికి ఇది చెంపపెట్టుగా టీఆర్ఎస్‌వర్గాలు అంటున్నాయి. 'మిషన్‌భగీరథ', '24గంటల విద్యుత్'కు అవసరమయ్యే నిధులు అందించేందకు, పనులు వేగవంతమయ్యేందకు నిత్యం రోడ్లు, భవనాలశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఎనలేనిది. ట్రయల్‌రన్‌లోనూ విజయవంతమై డిసెంబరు 31వతేదీ రాత్రి పూర్తిస్థాయిలో 24గంటల విద్యుత్ ప్రారంభించేవరకు మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ ఉంది. దీంతో ఉమ్మడిజిల్లాలో అవాంతరాలు లేకుండా విద్యుత్ విజయవంతంగా సాగుతోంది. ఈ క్రమంలో ఇంక్రిమెంట్ ఓ తీపికబురు. దీంతో ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసింది. కిందిస్థాయినుంచి ఉన్నతోద్యోగులవరకు సీనియార్టీ ఆధారంగా రూ.500లనుంచి 5వేలవరకు ఇంక్రిమెంట్లు పెరిగినట్టు అధికారులు, ఉద్యోగులు అంటున్నారు. దీంతో సీఎం చిత్రపటానికి జిల్లావ్యాప్తంగా అధికారులు, ఉద్యోగులు, పలు సంఘాల నాయకులు క్షీరాభిషేకం చేశారు.


సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

విద్యుత్ ఉద్యోగుల దేవుడు సీఎం..
ఎం.శ్రీనివాస్, టీఆర్‌వీకేఎస్ డివిజన్ అధ్యక్షుడు

విద్యుత్ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ దేవుడు. మా కష్టాన్ని గమనించిన వెంటనే ఇంక్రిమెంట్ ప్రకటించటం ఆనందదాయకం. 24గంటల విద్యుత్ అందించటంలో సర్కారుచూపించిన చొరవకు అనుగుణంగా ఆశాఖలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి ఎంతో కష్టపడ్డాడు. ఇంక్రిమెంట్ పెరిగిన వేతనాలు.. ఆ కుటుంబాలకు ఆసరా అవుతుంది.

సీఎంకు కృతజ్ఞతలు : బాబునాయక్,
తెలంగాణ ఇంజనీర్స్ అసోసియేషన్ కేంద్రక మిటీ సభ్యుడు

విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ అందించటం హర్షణీయం. ఉద్యోగుల తరఫున సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. కొత్తసంవత్సర కానుకను ప్రతీ విద్యుత్ ఉద్యోగిఇంటికి ఇచ్చినట్లైంది. రానున్న కాలంలో రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చేందుకు ఉద్యోగులగా ముందుంటాం.

ఇంక్రిమెంట్ అందించటం భేష్..
శివరామకృష్ణ, టీఆర్‌వీకేఎస్ నాయకుడు

విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ అందించటం గర్వించదగ్గ విషయం. గతంకంటే ఆ శాఖ ప్రాధాన్యాన్ని పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు. ప్రభుత్వవిధానాలకు అనుగుణంగా రానున్న కాలంలో ఉత్సాహంతో సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తాం. రైతులకు కరెంట్ కష్టాలురాకుండా, ప్రభుత్వం లక్ష్యాన్ని ముందుకుసాగించేలా బాధ్యతాయుతంగా ముందుకు సాగుతాం.

సేంద్రియ ఉత్పత్తులదిశగా 'ఎస్‌హెచ్‌జీ'లు

8 **అన్నిరంగాల్లోకి.. మహిళా స్వయంసహాయక సంఘాలు** 8 **త్వరలో రూ.40కే లంచ్‌బాక్స్** 8 **స్టాళ్లను ప్రారంభించిన డీఆర్డీవో మురళీధర్‌రావు**



సంక్షేమభవన్‌లో ఏర్పాటైన స్టాల్స్ .. డీఆర్డీఏలోని 'ఎస్‌హెచ్‌జీ' స్టాల్‌ను ప్రారంభిస్తున్న డీఆర్డీవో మురళీధర్‌రావు

ఖమ్మం సంక్షేమవిభాగం, జనవరి 2: అవకాశం ఉన్న అన్నిరంగాల్లోకి మహిళా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధిచేసేందుకు జాతీయ గ్రామీణ జీవనోపాధి కల్పన మిషన్(ఎన్‌ఆర్‌ఎల్‌ఎం) అధ్వర్యంలో జిల్లాను రాష్ట్రంలోనే మోడల్‌గా తిర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖాధికారి(డీఆర్డీవో) మురళీధర్‌రావు అన్నారు. డీఆర్‌డీఏలో మంగళవారం ఏర్పాటుచేసిన మహిళా స్వయంసహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయకేంద్రాన్ని డీఆర్డీవో ప్రారంభించారు. వస్తువుల నాణ్యత, ధరలు, తయారీవిధానాలను మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. నాణ్యతతో కూడిన వస్తువులను మార్కెట్ ధరకంటే తక్కువధరలకే అమ్మకాలు జరిగేలా చూడాలన్నారు. అనంతరం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డీఆర్డీవో మాట్లాడారు. ఇప్పటి వరకు 'ఎస్‌హెచ్‌జీ'ల ఉత్పత్తులను ఎక్కడైనా స్టాళ్లను ఏర్పాటుచేస్తే, అక్కడే అమ్మకాలు జరిగేవని.. కానీ ప్రత్యేకంగా ప్రజలు ఎప్పుడైనా కొనుగోలుచేసేలా డీఆర్‌డీఏలో స్టాల్‌ను ఏర్పాటుచేశామన్నారు.


స్టాల్‌లో అమ్మకానికి ఉంచిన ఆహార ఉత్పత్తులు

● జిల్లావ్యాప్తంగా 20 స్టాళ్లను ఏర్పాటుచేస్తామని డీఆర్డీవో మురళీధర్‌రావు అన్నారు. సేంద్రియవిధానంలో మహిళాసంఘాలే ఎన్‌పీఎం విధానంలో కూరగాయలు, ఇతరపంటలను పండించి, పంటలను నూర్పిడిచేసి అమ్మకాలు జరిగేలా కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. కొణిజర్ల, వైరాలో మహిళా స్వయం సహాయక చేపల సంఘాలను ఏర్పాటు చేశామన్నారు. ఖమ్మంలో వినూత్నంగా రూ.30లేదా రూ.40లకు లంచ్‌బాక్స్ అందించేలా మహిళాసంఘాలు ముందుకొస్తున్నాయన్నారు. కల్తీలేకుండా కారం, పసుపు ఇతరఉత్పత్తులను యంత్రాల ద్వారా కాకుండా ఇనుపరోకళ్లవిధానంలో దంచి, అమ్మకాలు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ తాళ్లూరి ఇందుమతి, ఏవో రమేశ్, డీపీఎం శ్రీనివాసరావు, పీఎం వసంతసేన, ఏపీఎం ఆలస్యం శ్రీనివాసరావు, ఏపీఎం లక్ష్మి, అడ్మిన్ మధుసూదన్‌రాజు, డీపీఎం అంజనేయులు, ఏపీఎం అశోక్‌పాల్, పీఎం ఐబీ రామకృష్ణ, రాము, రామకృష్ణ, రంగారావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఉత్పత్తులు..

కేవలం కంది, పెసర, బొబ్బర, మినపపప్పులు కోసం ఏర్పాటుచేస్తామని రూపొందించిన స్టాళ్లకు 'ఎస్‌హెచ్‌జీ'లనుంచి పెద్దఎత్తున ఉత్పత్తులను తీసుకొచ్చారు. చెనేతవస్త్రాలు పంజాబీడ్రస్‌లు, చీరలు, కార్పెట్లు, దుప్పట్లు, కలప వస్తువులు, పిండివంటలు, బనియన్లు, చేతితో తయారుచేసిన లోహపుదేవుని చిత్రపటాలు, పలురకాల పచ్చళ్లు, పప్పులు.. ఇలా అనేక ఉత్పత్తులను మహిళా స్వయం సంఘాల స్టాళ్లలో ఉంచారు. దీంతో ఉద్యోగులు, వినియోగదారులు కొనుగోలు చేశారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కార్యాలయం
ఆర్.ఇ.సి.హన్మకొండ, వరంగల్

మధ్యవర్తిత్వం పిటిషన్ నో.988/2017
బిట్వీన్
శ్రీ బండ్లమాంబ చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
మహబూబాబాద్ బ్రాంచ్ ..డిస్ప్యూటెంట్
నర్ర శివరాజ్ మరియు ఇతరులు ...అపోనెంట్స్

నోటీసు

Opp No.1: **నర్ర శివరాజ్,** తండ్రి : వెంకులు, వయస్సు: 38 సం॥, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం (అకౌంటెంట్) S.T.O. వెంకటాపురం, భద్రాచలం జిల్లా. నివాసం: సెకండ్ ఫ్లోర్, ప్లాట్ నం.S2, శ్రీనివాస నిలయం: Z.P.సర్కిల్, ఖమ్మం జిల్లా.
Opp No.2: **గొల్లకట్ట శివరామన్,** తండ్రి : రామచంద్రయ్య, వయస్సు: 45 సం॥, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం సీనియర్ మెడికల్ ఆఫీసర్ గవర్నమెంట్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఖమ్మం, ఖమ్మం జిల్లా, నివాసం: ఇ.నెం.17-20, కొత్తపేట, యలమంచిలీ, వైజాగ్ జిల్లా.
Opp No.3: **గంగిశెట్టి వీరయ్య,** తండ్రి : భద్రయ్య, వయస్సు: 42 సం॥ వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం ఫార్మసిస్ట్, గవర్నమెంట్ ఆయుర్వేదిక్ హాస్పిటల్, ఆర్-కొత్తగూడెం, మం: చర్ల, జిల్లా: ఖమ్మం, నివాసం: ఇ.నెం.9-1-90 మెడికల్ కాలనీ 1వ వీధి, భద్రాచలం జిల్లా.
Opp No.5: **వీట రాజకుమార్,** తండ్రి : ఆలిఫేజ్, వయస్సు: 45 సం॥, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం-ఫార్మసిస్ట్, మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కొణిజెర్ల, మం.కొణిజెర్ల, జిల్లా: ఖమ్మం. నివాసం: ఇ.నెం.5-2-248/J/12, ముస్తఫానగర్, ఖమ్మం జిల్లా.
పైన తెలిపిన డిస్ప్యూటెంట్ కంపెనీ వారు మొదట అపోనెంట్ నెం.1 నుండి 6 మంది పై చిట్ నెం.27LT 5SBCF-20, లో బకాయి రాబట్టుకొనుటకొరకు, పైన తెలిపిన మధ్యవర్తిత్వం పిటిషన్ దాఖలు చేసినారు ఇప్పటివరకు రెండు వాయిదాలలో చిట్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి నోటీసులు పంపిన కూడా మీరు హాజరు కాలేదు. కావున, మీరు తేదీ: 12-01-2018., రోజున ఉదయం 11.00 గం. నుండి మధ్యాహ్నం 2.00 గం. వరకు స్వయంగా హాజరు కాగలరు, కానీ యెడల సంబంధించిన రికార్డులు మరియు క్లెయిమ్ పిటిషన్ పరిశీలించి డిస్ప్యూటెంట్ వాదన విని అవార్డు సర్టిఫికెట్ ఇవ్వబడును.

జిల్లా రిజిస్ట్రార్ వరంగల్
సం/- **డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్**
స్థలం: డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్(జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం)

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కార్యాలయం
ఆర్.ఇ.సి.హన్మకొండ, వరంగల్

మధ్యవర్తిత్వం పిటిషన్ నో.987/2017
బిట్వీన్
శ్రీ బండ్లమాంబ చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
మహబూబాబాద్ బ్రాంచ్ ..డిస్ప్యూటెంట్
నర్ర శివరాజ్ మరియు ఇతరులు ...అపోనెంట్స్

నోటీసు

Opp No.1: **నర్ర శివరాజ్,** తండ్రి : వెంకులు, వయస్సు: 38 సం॥, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం (అకౌంటెంట్) S.T.O. వెంకటాపురం, భద్రాచలం జిల్లా. నివాసం: సెకండ్ ఫ్లోర్, ప్లాట్ నం.S2, శ్రీనివాస నిలయం: Z.P.సర్కిల్, ఖమ్మం జిల్లా.
Opp No.2: **గొల్లకట్ట శివరామన్,** తండ్రి : రామచంద్రయ్య, వయస్సు: 45 సం॥, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం సీనియర్ మెడికల్ ఆఫీసర్ గవర్నమెంట్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఖమ్మం, ఖమ్మం జిల్లా, నివాసం: ఇ.నెం.17-20, కొత్తపేట, యలమంచిలీ, వైజాగ్ జిల్లా.
Opp No.3: **గంగిశెట్టి వీరయ్య,** తండ్రి : భద్రయ్య, వయస్సు: 42 సం॥ వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం ఫార్మసిస్ట్, గవర్నమెంట్ ఆయుర్వేదిక్ హాస్పిటల్, ఆర్-కొత్తగూడెం, మం: చర్ల, జిల్లా: ఖమ్మం, నివాసం: ఇ.నెం.9-1-90 మెడికల్ కాలనీ 1వ వీధి, భద్రాచలం జిల్లా.
Opp No.5: **వీట రాజకుమార్,** తండ్రి : ఆలిఫేజ్, వయస్సు: 45 సం॥, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం-ఫార్మసిస్ట్, మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కొణిజెర్ల, మం.కొణిజెర్ల, జిల్లా: ఖమ్మం. నివాసం: ఇ.నెం.5-2-248/J/12, ముస్తఫానగర్, ఖమ్మం జిల్లా.
పైన తెలిపిన డిస్ప్యూటెంట్ కంపెనీ వారు మొదట అపోనెంట్ నెం.1 నుండి 6 మంది పై చిట్ నెం.27LT 5GVL-20, లో బకాయి రాబట్టుకొనుటకొరకు, పైన తెలిపిన మధ్యవర్తిత్వం పిటిషన్ దాఖలు చేసినారు ఇప్పటివరకు రెండు వాయిదాలలో చిట్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి నోటీసులు పంపిన కూడా మీరు హాజరు కాలేదు. కావున, మీరు తేదీ: 12-01-2018., రోజున ఉదయం 11.00 గం. నుండి మధ్యాహ్నం 2.00 గం. వరకు స్వయంగా హాజరు కాగలరు, కానీ యెడల సంబంధించిన రికార్డులు మరియు క్లెయిమ్ పిటిషన్ పరిశీలించి డిస్ప్యూటెంట్ వాదన విని అవార్డు సర్టిఫికెట్ ఇవ్వబడును.

జిల్లా రిజిస్ట్రార్ వరంగల్
సం/- **డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్**
స్థలం: డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్(జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం)

ఆంధ్రజ్యోతి DAILY క్లాసిఫైడ్స్

WANTED
★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931
AJY_438657

WANTED
V S.S.C/Inter/I.T.I/ డిప్లొమా (పాస్/ఫెయిల్) ఐన 26మంది స్త్రీ/పులకు మా కంపెనీలో ఉద్యోగాలు జీ: 9500+బోనస్+కమిషన్+4500+ఫ్రీరూమ్ (నో ఫీజు) 32 సం॥లోపువారు సింధూ ప్రమోషన్స్ M.R.O ఆఫీస్ రోడ్ D.E.O. ఆఫీస్ ఎదురు సందులో - ఖమ్మం. 9966151479
AJM: 1347

వెంటనే కావలెను
★ Govt (R) మీ సొంత మండలాల్లో & కంపెనీలల్లో DO's సూపర్ వైజర్స్ ATM సెక్యూరిటి గార్డ్స్ (5th to Degree) స్త్రీ / పు కావలెను. జీతం : 12000/- ఫ్రీ రూం + మీల్స్. వెంటనే ఫోన్ చేయండి. ఉద్యోగం గ్యారెంటీ ప్రసన్న గ్రూప్స్ సెల్ : 8008755682, 9573067524
AJW-31

ఆయుర్వేద వైద్యం
⊶ **బొల్లి, తెల్లమచ్చలు,** సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును సంప్రదించండి. ఫోన్: 7995392747, 9603055647.
SAAA-564

LOANS
★ అపరిమిత రుణాలు!!! ఆస్తి పై విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంకు తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. Unlimited Finance. ఫోన్: 8054949494, 8054959595 AJH-510

DISTANCE EDUCATION
V Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9848460142, 9490519191
KAK- 17-18/16

GOLD FINANCE
☞ సంప్ర॥ సెల్ : **99515 29962** బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్
AJB-442417

GOLD FINANCE
☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : **95739 44799**
AJB-442471

GOLD FINANCE
☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : **91606 90477**
AJB-442476

GOLD FINANCE
☞ Govt. Regd. 100% Genuine బంగారం బ్యాంకులలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్ సెల్ : **96520 89999**
AJB-442480

ప్రకటనల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు
BHADRACHALAM 9985411347
KOTHAGUDEM 9985401698 9985400885
KHAMMAM 9985406151 9985411337

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

సత్తుపల్లి

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

సత్తుపల్లి, జనవరి 2: సత్తుపల్లి మండలం తుంబూరులో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో మంగళవారం ఉదయం భక్తులు రామానుజాస్వామి వారి తిరువీధులసేవ నిర్వహించారు. అనంత రం 18వ పాసుర సందర్భంగా గాజుల ఉత్సవం నిర్వహించారు.



ప్రజాధనం వృథా..

● ప్రభుత్వ మందులను పడేసిన ఆరోగ్య సిబ్బంది

తల్లాడ, జనవరి 2: ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రానికి వచ్చే రోగులను పరీక్షించి ఉచితంగా పంపిణీ చేయాల్సిన మందులను సంబంధిత వైద్య ఆరోగ్యసి బ్బంది నిర్లక్ష్యంగా వృథాగా పడవేశారు. వేలాదిరూపాయలు విలువచేసే ఇంజ క్షన్లు, ట్యాబ్లెట్లను ఆరోగ్య ఉపకేంద్రం సమీపంలోని పాడుబడిన బావిలో ప డవేయటంతోపాటు మరికొన్ని తగులబె ట్టిన వైనం తల్లాడ మండలం అన్నారు గూడెం ఆరోగ్య ఉపకేంద్రంలో చోటుచే సుకుంది. ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో అనారోగ్యానికి గురైన ప్రజలకు ఉచి తంగా పంపిణీ చేయాల్సిన మందులు వృథా అయ్యాయి. ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహించే ఏఎన్ఎంలు నిర్ల క్ష్యంగా విలువైన మందులను పడవేయ టం, ధ్వంసం చేయటం పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అన్నారు గూడెం ఆరోగ్య ఉపకేంద్రంలో పనిచేసే ఏఎన్ఎంలు సక్రమంగా విధులకు హా జరుకాకపోవడమేకాక ఆరోగ్య కేంద్రానికి వైద్యంకోసం వచ్చే రోగులను పట్టించుకో రనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతు న్నాయి. వైద్యసిబ్బంది నిర్లక్ష్యానికి వృథాగా మందులు పడవేయటం నిదర్శ నంగా చెప్పుకోవచ్చు. ప్రజాధనాన్ని దుర్వినియోగంచేసి విలువైన మంద లను నిర్లక్ష్యంగా పడవేసి ధ్వంసంచేసిన సంబంధిత ఆరోగ్య సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




పాడుబడిన బావిలో వృథాగా పడవేసిన ట్యాబ్లెట్లు, ఇంజక్షన్లు



గడువు ఉన్న ట్యాబ్లెట్లను తగులబెట్టిన దృశ్యం →

'ప్రైవేటు' ఫీజుల పెంపుపై అసంతృప్తి..

సత్తుపల్లి, జనవరి 2: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకోసం నియమించిన తిరుపతిరావు కమిటీ ప్రతి ఏటా పదిశాతం ఫీజులు పెంచుకునేవి ధంగా మూడురోజులక్రితం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వటంకూడా విద్యార్థుల తల్లిదండ్రుల్లో నిరాశ రేపింది. కమిటీ నివేదికకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోకముందే రానున్న విద్యాసంవత్సరానికి సంబం ధించి ప్రీప్రైమరీలో ప్రవేశాలకోసం పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేయటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమ వుతోంది. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది కూడా ఫీజుల నియంత్రణ లేనట్లే అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 'ప్రైవేటు' ఫీజుల అంశంపై పలువురి మనోగతం ఇదీ....

ప్రజాగళం

● విద్యాహక్కు చట్టానికి తూట్లు

ఇటికల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు



ప్రైవేట్, కార్పొరేట్ విద్యలకు అవకాశం కల్పి ంచేవిధంగా ప్రభుత్వం విద్యాహక్కు చట్టా నికి తూట్లు పొడుస్తోంది. ఫీజులు నియంత్ర ణ చేయకుండా పెంచే ఆలోచన సరైనది కాదు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెర వేర్చకుండా ఫీజులు పెంచి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తిరుపతిరావు కమిటీ సిఫా ర్సును వెనక్కి తీసుకోకుంటే ఉద్యమిస్తాం.

● కేజీ టు పీజీ ఉచిత ఉద్య అమలేదీ..?

గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు



ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యనందిస్తానని ప్రకటించి ప్రైవేట్, కార్పొ రేట్ విద్యారంగాన్ని నియంత్రిస్తానని హామీ ఇచ్చి చివరికి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థ లకు పెద్దపీట వేస్తోంది. కేజీ టూ పీజీ ఉచిత విద్య బూటకమని, ఫీజులు పెంపు నోటిఫికేషన్ జారీతో వెల్లడైంది. విద్యాసంవత్సరం ప్రా రంభానికి ముందే ఫీజులు పెంచవచ్చని చెప్పడం వెనుక ప్ర భుత్వ అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. తిరుపతిరావు కమిటీ సిఫార్సును ఉపసంహరించుకోకుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం.

● ఫీజుల పెంపుతో అదనపు భారం

ఎం.సునీల్, విద్యార్థి తండ్రి, సత్తుపల్లి



ప్రస్తుతం ఉన్న ఫీజులపై ప్రతి సంవత్సరం పదిశాతం చొప్పున ఫీజులు పెంచవచ్చని తిరుపతిరావు కమిటీ ప్రకటించడం సామా న్యులపై భారం మోపినట్లే అవుతుంది. విద్యారంగాన్ని బలోపేతంచేసి ఉచిత విద్య అందిస్తానని చెప్పిన ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదు.

● ఉన్న ఫీజులే భారంగా ఉన్నాయి..

ఎస్కే సుభానీ, మెకానిక్, సత్తుపల్లి



ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజులే భారంగా ఉన్నాయి. ఈపరి స్థితుల్లో ఫీజులు ఇబ్బడి ముబ్బడిగా పెంచే విధంగా ప్రభుత్వ నిర్ణయం ఉంది. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం దృష్టిసారించాలి. సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నిర్ణయించాలి.

ఐదున దివ్యాంగుల బస్‌పాసు మేళ

తల్లాడ, జనవరి 2: తల్లాడలోని వెలుగు కార్యాలయంలో ఈనెల ఐదోతేదీన మండలంలోని దివ్యాంగులకు బస్‌పాసు మేళ నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనే జర్ జవ్వాది వెంకటేశ్వరబాబు తెలిపారు. ఐదోతేదీ ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు బస్‌పాసు మేళ జరుగుతుందని శారీరక దివ్యాంగులకు 40శాతం, అంధులు, చెవిటి, మూగవారికి 100శాతం, మానసిక వికలాంగులకు 70శాతంలోపు కల్గి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుతోపాటు ఆధార్‌కా ర్డు, సదరమ్ సర్టిఫికెట్, నివాస ధ్రువీకరణ పత్రం ప్రతులు, రెండుపాస్‌పోర్టుసైజు ఫొటోలు జతపరిచి రూ.30 చెల్లించి రాయితీ బస్‌పాసును పొందాలని ఆయన కోరారు.

ఆరున సర్వసభ్య సమావేశం

తల్లాడ, జనవరి 2: ఈనెల ఆరున తల్లాడ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని తల్లాడ ఎంపీడీవో ఏ.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆరో తేదీ మధ్యాహ్నం రెండుగంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావే శమందిరంలో ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మా వతి అధ్యక్షతన సమావేశం ప్రారంభమవు తుందని వివరించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, వివి ధశాఖల అధికారులు సకాలంలో సమావేశా నికి హాజరుకావాలని ఆయన కోరారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	ఒక్కక్షణం
● శ్రీబాలాజీ	హలో
● సాయి బాలాజీ	ఎంసీఏ
● శ్రీకృష్ణ	దెయ్యం ఉందా లేదా

శ్వాసకోశ వ్యాధులపై ఆశాలకు అవగాహన

కల్లూరు, జనవరి 2: కల్లూరులోని ప్రభుత్వాసుపత్రి ప్రాం గణంలో వైద్యశాఖ తరపున శ్వాసకోశ వ్యాధులపై మంగళ వారం ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ఎల్.భాస్క ర్‌నాయక్ మాట్లాడుతూ జలుబు, టీబీ, న్యుమోనియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించా లని ఆశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మాధవి, రాజేశ్వరి, పీహెచ్‌వో రేవతి, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటనారాయణ, పెద్దపుల్లయ్య, వెంకటరమణ, ఏఎన్ఎంలు రజని, సీతలు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో: సత్తుపల్లి మండలం గంగారం పీహెచ్‌సీలో మంగళవారం శ్వాసకోశ వ్యాధులపై ఆశా కార్యకర్తలకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య శాఖ సిబ్బంది జలుబు, టీబీ, న్యుమోనియా వ్యాధుల పట్ల గ్రా మాల్లో ఉండే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న భాస్కర్‌నాయక్

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తల్లాడ, జనవరి 2: తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో వృద్ధులకు టీఆర్ఎస్ నాయకులు నారపోగు వెంక ట్, దుండేటి కేశవరెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఇసన్నపల్లి అశోక్, ప్రేమానందం, శ్రీను పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కల్లూరు, జనవరి 2: స్థానిక బాలికోన్నతపాఠశాల ప్రాంగణంలో మండల యూటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. మండల యూటీఎఫ్ అధ్య క్షుడు శీలం వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో వాటిని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యావిధానాన్ని బలోపేతం చేసేందుకు యూటీఎఫ్ నిర్విరామంగా కృషిచేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.న టేష్, ఉపాధ్యాక్షుడు మహేష్, ఆసంఘ నాయకులు రాంబాబు, శ్రీనివాస్, రఘు, చక్ర వర్తి, మహిళా ప్రతినిధులు సుబాన్, నాగమణి పాల్గొన్నారు.



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

తల్లాడ, జనవరి 2: ఏపీజీవీబీ ఖాతాదారులు బ్యాంకు సేవలను విని యోగించుకోవాలని తల్లాడ బ్రాంచ్ క్షేత్ర అధికారి మిద్దే కృష్ణయ్య అన్నారు. మంగ ళవారం మండల పరిధిలోని అన్నారు గూడెం గ్రామంలో ఖాతాదారుల సమ క్షంలో బ్యాంకు క్యాలెండర్లను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం బ్యాంకుమిత్ర తాళ్లూరి వెంకటరమణ, అటెండర్ రాంబాబు తదితరులు పాల్గొ న్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమం

● సీపీఎం పట్టణ కార్యదర్శి పాండురంగారావు

సత్తుపల్లి రూరల్, జనవరి 2: ప్రజా సమస్యలపై ఉద్య మించేందుకే తెలంగాణ ప్రజాసామాజిక సంఘాల ఐక్యవే దిక(టీమాస్) ఉందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మోరం పూడి పాండురంగారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఒకటో వార్డులో టీమాస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈసందర్భంగా స్థానికులు ఒకటో వార్డులోని పలుసమస్యలను టీమాస్ నాయకుల దృష్టికి తీసు కువచ్చారు. అనంతరం టీమాస్ నాయకులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కరిం చేందుకే టీమాస్ ఉందని, వార్డులో ఉన్నసమస్యలపై తాము ఉద్యమిస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం 17మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో టీమాస్ నాయకులు కొలికపోగుసర్వేస్వరరావు, నాగభూషణం, కాసింబాబు, రావుల రాజబాబు, జాజిరి శ్రీనివాస్, ఈలప్రోలు రామ్మూర్తి, చల్లపల్లి వెంకటేశ్వరరావు, చప్పిడి భాస్కర్‌రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మోరంపూడి

మండల పరిషత్‌లో నూతన సంవత్సర వేడుకలు

తల్లాడ, జనవరి 2: స్థానిక మండల ప్రజాపరిషత్ కా ర్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి కేక్ కట్‌చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలి

● జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు

కల్లూరు, జనవరి 2: సమాజసేవలో విద్యార్థులు ముందుండాలని కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చెన్నూరు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తరుపున మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రసంగించారు. సమాజంలో మార్పుకోసం విద్యార్థులు అన్ని వేళలా ముందజంలో ఉండాలని కోరారు. విద్యార్థులు సేవలందించేందుకు ఎన్‌ఎస్‌ఎస్ ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. చెన్నూరు గ్రామంలో నేటినుంచి 8వ తేదీ వరకు విద్యార్థులు స్థానికంగా గ్రామంలో అందుబాటులో ఉండి సమాజానికి ఉపయోగపడే సేవాకార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. మద్యపాన నిషేధం, పరిసరాల పరిశుభ్రత, వరకట్న నిషేధం, బాల్యవివాహాల నిర్మూలన వంటి కార్యక్రమాలపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. గ్రామపంచాయతీ గౌరవ సలహాదారుడు పాలెపు రామారావు ప్రసంగిస్తూ తమగ్రామం పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛభారత్ దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈవారం రోజులూ తాము కూడా విద్యార్థులకు సహకరిస్తామన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రధాన వీధుల్లో రహదారుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నున్నా కృష్ణయ్య, ఎంపీటీసీ సభ్యులు అరిగెల వెంకటమ్మ, విజయలక్ష్మి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్కే అతహర్ అలీ, అధ్యాపకులు జీనుగు కిరణ్, మాచినేని శ్రీనివాసరావు, వీరభద్రం, రామునాయక్, వరలక్ష్మి, జ్యోతి, స్థానికులు చాట్ల రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.


శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగిని హఠాన్మరణం

● పలువురు అధికారుల నివాళి

ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి 2: ఆర్‌డబ్ల్యూఎస్ మధిర కార్యాలయంలో పనిచేస్తున్న ఎంవీశారద(45) సోమవారం సాయంత్రం హఠాన్మరణం పొందారు. ఆమె కొద్దికాలంగా శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్నారు. ఈనేపథ్యంలో సోమవారం సాయంత్రం తన ఇంట్లో అకాల మరణం పొందారు. ఆమె భర్త ఎంవీ తిరుమలాచార్యులు బీఎస్‌ఎన్‌ఎల్‌లో పని చేస్తున్నారు. ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శారదకు ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఆమె మరణ వార్త విన్న ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగులు శారద భౌతికఖాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బీఎస్‌ఎన్‌ఎల్ ఈయూ సర్కిల్ కార్యదర్శి జె.సంపత్‌రావు, జిల్లా నాయకులు జి.సాంబశివరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కిరణ్‌కుమార్, టి.శంకర్‌రావు, సురేంద్రరెడ్డి, శ్రీనివాసాచారి, ఎం.శ్రీను, దేశిరెడ్డి కోటిరెడ్డి, వీవీ, చాగంటి నాగమల్లు, ఉపేందర్‌తోపాటు సీపీఎం జిల్లాకార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కళ్యాణం వెంకటేశ్వరరావు శారద మృతదేహానికి నివాళి అర్పించారు. ఆమె కోరికమేరకు మరణానంతరం ఆమె భౌతిక ఖాయాన్ని మమత వైద్యకళాశాలకు దానంచేశారు.


శారద
(పాతచిత్రం)

అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైంది

● డాక్టర్ మురళీకృష్ణ

వైరా, జనవరి 2: అయ్యప్ప దీక్షలు ఎంతో పవిత్రమైనవని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కోదండరామాలయం ఆవరణలో అయ్యప్పస్వాములకు ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. లగడపాటి ప్రభాకర్ దంపతులు, ఉంద్రు శ్యాంబాబు దంపతులు, డాక్టర్ కాపా మురళీకృష్ణ దంపతులు రూ.పదివేలతో కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ ఉంద్రు శ్యాంబాబు, ట్రెజరర్ పెనుగొండ ఉపేంద్రరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఏడునూతల బుచ్చిరామారావు, జాయింట్ సెక్రటరీ మాదినేని సునీత, సభ్యులు నంబూరి మధు, చింతనిప్పు వెంకటయ్య, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, గజ్జల కృష్ణమూర్తి, నాగి, సత్యంబాబు, ప్రభాకర్, కాపా గోపాలరావు, వెంకటేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న మురళీకృష్ణ తదితరులు

భూప్రక్షాళన డీటీలకు ఘనసత్కారం

తల్లాడ, జనవరి 2: తల్లాడ మండలంలో భూప్రక్షాళన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించటంలో సహకరించిన ఉపతహసీల్దార్లు సత్యనారాయణ, సాదియా సుల్తానాలను మంగళవారం తల్లాడ మండల రెవెన్యూ అధికారులు ఘనంగా సత్కరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తల్లాడ మండలంలో భూప్రక్షాళన కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విధులు నిర్వర్తించిన ఇద్దరు డీటీలను తల్లాడ తహసీల్దార్ జి.శిరీష ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌ఐలు ప్రసన్నకుమార్, శ్రీనివాసరావు, యూడీసీ జహేదాబేగం, జూనియర్ అసిస్టెంట్ మౌనిక, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.


డీటీలను సన్మానిస్తున్న తహసీల్దార్

వృద్ధులు, వికలాంగులకు చీరల పంపిణీ

వైరా, జనవరి 2: మండలంలోని గండగలపాడులో మంగళవారం దోనేపూడి ట్రస్టు ఆధ్వర్యంలో పేదమహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రేమజ్యోతి ఒహెగ్ చర్చిలో దోనేపూడి సురేందర్ దంపతులు వృద్ధులు, వికలాంగులకు చీరలు పంపిణీచేశారు. దోనేపూడి ట్రస్టు తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులో కూడా వాటిని కొనసాగిస్తామని సురేందర్ పేర్కొన్నారు. పాస్టర్ ఏసుదాసు, షేక్.పాషా, ఘని, పూర్ణకంటి రామారావు, ఆమోష్ పాల్గొన్నారు.


వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అన్నం ఫౌండేషన్ ఆశ్రమానికి మతిస్థిమితంలేని మహిళ

కొణిజర్ల, జనవరి 2: మండలంలోని తనికెళ్ల సమీపంలో మంగళవారం మతిస్థిమితంలేని మహిళ తిరుగుతుండటంతో కొణిజర్ల మండల అన్నం ఫౌండేషన్ సభ్యులు ఆసంస్థ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావుకు సమాచారం ఇచ్చారు. ఆమెను చేరదీసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. అనంతరం అక్కడ నుంచి అన్నం ఫౌండేషన్ ఆశ్రమానికి తీసుకువెళ్లారు. ఈకార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ సభ్యులు కొత్తపల్లి నాగేశ్వరరావు, సైదులు, వీరన్న, అశోక్, సుమన్ పాల్గొన్నారు.


మతిస్థిమితంలేని మహిళను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చిన దృశ్యం

మండలంలో మిర్చితోటల పరిశీలన

కారేపల్లి జనవరి 2: మండలంలోని పలువురు రైతులకు చెందిన మిర్చి తోటలను మంగళవారం కావేరి సీడ్ కంపెనీ ప్రతినిధులు రైతులతో కలసి సందర్శించారు. మండలంలో ఈఏడాది అధికంగా కావేరి లిటిల్ హట్ విత్తానాలను నాటుకున్నారు. దీంతో అధికంగా దిగుబడి వచ్చిందని రైతులు పేర్కొన్నారు. ఈసందర్భంగా కంపెనీ ప్రతినిధి పుప్పాల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కావేరి లిటిల్ హట్ బాగా ఏపుగా మర్చితోట ఎదిగి మంచికాపు పూతతో విరగకాసిందన్నారు. దీంతో కంపెనీకి చెందిన క్షేత ప్రదర్శన చేయడం జరిగిందన్నారు.

హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు

మధిర రూరల్, జనవరి 2: ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చటంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు విమర్శించారు. మంగళవారం రాత్రి మధిర మండలంలోని మడుపల్లి గ్రామంలో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్‌బెడ్‌రూం, దళితులకు భూమి, రుణమాఫీ, కేజీటూపీజీ ఉచిత విద్యవంటివి హామీలకే పరిమితమయ్యాయన్నారు. మాయమాటలతో కాలం వెళ్లబుచ్చుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు. గ్రామంలో వైసీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మధిర నియోజకవర్గ కన్వీనర్ దారెల్లి అశోక్, మండల, పట్టణ అధ్యక్షులు అయిలూరి ఉమామహేశ్వర్‌రెడ్డి, దేవంభొట్ల శ్రీనివాసరావు, నాగవేణు, మస్తాన్‌పాషా పాల్గొన్నారు.

పేకాట, కోడిపందేల స్థావరాలపై దాడులు

సత్తుపల్లి రూరల్, జనవరి 2: సత్తుపల్లి పట్టణంతోపాటు మండలపరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న కోడిపందేలు, పేకాట స్థావరాలపై స్పెషల్ బ్రాంచి పోలీసులు మంగళవారం దాడులుచేశారు. పట్టణంలోని గుడిపాడు రోడ్డులో కోడిపందేలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో స్పెషల్ బ్రాంచి పోలీసులు దాడులుచేశారు. పందేలు నిర్వహిస్తున్న నిర్వాహకులు పోలీసులు రావడాన్ని గమనించి పారిపోయారు. మండల పరిధిలోని తుంబూరులో పేకాట, కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు స్థావరాలపై దాడులు నిర్వహించగా వారిని గమనించిన నిర్వాహకులు అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయారు.

దొరికిన బంగారం.. యజమానికి అప్పగింత

వేంసూరు, జనవరి2: తనకు రోడ్డు మీద దొరికిన బంగారాన్ని తిరిగి యజమానికి అప్పగించి నిజాయతీని చాటుకున్న సంఘటన వేంసూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వేంసూరు మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న నర్సమ్మ కుమారుడు నవీన్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా కుమారుడికి రూ.లక్ష విలువచేసే బంగారపు బ్రాస్‌లెట్‌ను 31వ తారీఖున కొని బహుమతిగా అందజేసింది. నవీన్ ఆడుకుంటుండగా బ్రాస్‌లెట్ జారిపోయింది. వేంసూరులో మీసేవా నిర్వాహకురాలు కంకటి మీనాక్షి మధ్యాహ్న భోజనంకోసం ఇంటికి వెళుతుండగా దారిలో బ్రాస్‌లెట్ దొరికింది. ఆమె బంగారం చూసి ఆశపడకుండా సొత్తు ఎవరిదని ఆరా తీసి వారికి అందజేసి తన నిజాయతీని చాటుకుంది. దొరికిన బంగారాన్ని వేంసూరు ఎంపీడీవో బండి గోవిందరావు, ఈవోఆర్డీ బి.అశోక్, పంచాయతీ కార్యదర్శి ఎస్.రాజగోపాల్‌కృష్ణ సర్పంచి టి.గోపాలకృష్ణల సమక్షంలో నర్సమ్మకు మీనాక్షి భర్త రాఘవ అందజేశాడు. దొరికిన బంగారాన్ని నిజాయతీగా యజమానికి అప్పగించినందుకు పలువురు అధికారులు, గ్రామస్థులు రాఘవ దంపతులను అభినందించారు.


ఆభరణాన్ని అప్పగిస్తున్న దృశ్యం

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మధిర, జనవరి 2: యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 డైరీ, క్యాలెండర్లను మంగళవారం ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్టీవో ప్రసన్నకుమార్, ఎంపీడీవో పి.ఆల్బర్ట్, ఎంఈవో వై.ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ నిరంతరం కృషి అభినందనీయమన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన సంవత్సరంలో సర్వీస్‌రూల్స్ సంక్షోభానికి తెరదించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు పి.నాగేశ్వరరావు, ఏ.వినోదరావు, షేక్.నాగూర్‌వలి, ఆర్.లక్ష్మణ్‌రావు, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యూటీఎఫ్, టీపీటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

బోనకల్, జనవరి 2: మండలంలోని రావినూతల ఉన్నతపాఠశాలలో మంగళవారం యూటీఎఫ్, టీపీటీఎఫ్ డైరీలు, క్యాలెండర్లను ఎంఈవో ఎం.ఇందిరాజ్యోతి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరావు యూటీఎఫ్, టీపీటీఎఫ్ నాయకులు జి.రామకృష్ణ, వల్లంకొండ రాంబాబు, పి.అప్పారావు, చంద్రప్రసాద్, ఏసోబు, రామారాజు, రమేష్, సత్యజీత్, మర్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


యూటీఎఫ్ డైరీ, టీపీటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విచ్చలవిడిగా వేట

- విద్యుత్ వైర్లు, ఉచ్చులు, నాటుతుపాకులతో వధ
- ప్రమాదవశాత్తు మనుషులు, పశువుల మృతి
- కనుమరుగవుతున్న అటవీ జంతువులు
- ఇతర ప్రాంతాలకు మాంసం సరఫరా

అశ్వారావుపేట, జనవరి 2: ఏజెన్సీ ప్రాంతంలో అటవీజంతువుల వేట విచ్చలవిడిగా సాగుతోంది. స్థానిక వేటగాళ్లతో పాటు ఏపీనుంచి వస్తున్న వ్యాపారులు అడవుల్లో మాటు వేసి మరీ జల్లా చేస్తున్నారు. జంతువులను వేటాడి ఈ మాంసాన్ని విక్రయిస్తూ పెద్దఎత్తున వ్యాపారలావాదేవీలను కొనసాగిస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలో అటవీజంతువుల మాంసం కిలో రూ.500- 800 వరకు పలుకుతోంది. దీంతో పలువురు దీన్ని వ్యాపారంగా మార్చుకున్నారు. గతంలో సరదాగా, హోదాగా వేటను భావించేవారు. ఇప్పుడు అది ఆదాయమార్గంగా మారింది.

విద్యుత్ వైర్లు, నాటుతుపాకీలు

అడవుల్లో పంట పొలాలు, దట్టమైన అటవీమార్గంలో జంతువులు నడిచే బాటలు, నీటి కొలనుల వద్దకు వచ్చే జంతువులను మట్టుపెట్టేందుకు వేటగాళ్లు వివిధ మార్గాలు అనుసరిస్తున్నారు. విద్యుత్‌లైన్లు అందుబాటులో ఉంటే సన్నని ఇనుపతీగలను 2-3 కిలోమీటర్ల దూరం వరకు ఏర్పాటు చేస్తారు. దీనిద్వారా జంతువులను వేటాడతారు. మరోమార్గం పంట పొలాల వద్ద నాటుబాంబులను ఏర్పాటు చేయడం.. మరికొందరు నాటుతుపాకులతో అడవులను జల్లెడపడుతూ జంతువులను వేటాడుతుంటారు. ఇది అనేక మంది ప్రాణాలను బలిగొంటోంది. మరికొంత మంది గాయపడుతున్నారు. పశువులు, దుక్కిటెడ్లు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు అనేకం జరిగాయి. అశ్వారావుపేట ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు బలైన సంఘటనలు ఇలా ఉన్నాయి..

- అశ్వారావుపేట మండలంలోని దురదపాడులోని ఓ గుట్టపైన రెండేళ్ల క్రితం వేటకోసం విద్యుత్ వైర్లు అమర్చారు. ఈ తీగలు తగిలి ఆరునెలల తేడాలో ఇద్దరు మృతిచెందారు.
- 2015 జనవరి 1న తిరుమలకుంటకు చెందిన జుజ్జూరు అన్వేష్ అనే యువకుడు జంతువుల వేటకోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు తగిలి మృతిచెందాడు.
- 2016 జనవరిలో తిరుమలకుంట కాలనీకి చెందిన మడకం రాజు అనే యువకుడు రెడ్డిగూడెం సమీపంలో పంట పొలాలచుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్‌వైర్లు తగిలి మృత్యువాతపడ్డాడు.
- పండువారిగూడెం, దిబ్బగూడెం, రామన్నగూడెం సమీపంలో నాటుతుపాకీలతో వేటాడే సమయంలో ఓ వ్యక్తి మృతిచెందడమే కాకుండా, అనేక మంది తీవ్రంగా గాయాలైన సంఘటనలు ఉన్నాయి. అనేక పశువులు విద్యుత్‌వైర్లు, ఉచ్చుల బారిన పడి మృతిచెందిన సంఘటనలు జరిగాయి. పోలీసులు తనిఖీల్లో 70కిపైగా నాటు తుపాకీలు పట్టుబడిన సంఘటనలు అప్పట్లో సంచలనం కలిగించింది.
- మండలంలో కన్నాయిగూడెం, కంట్లం, అనంతారం, నందిపాడు, గాండ్రాల, మొద్దులమాడ, దురదపాడు, తిరుమలకుంట, ఉశిర్లగూడెం, రెడ్డిగూడెం అటవీ ప్రాంతాలలో వేట అధికంగా జరుగుతుంది.
- చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలోని మహబూబునగర్, అబ్బుగూడెం,అన్నపురెడ్డిపల్లి, మద్దుకూరు, పోకలగూడెం, బెండాలపాడు, రావికంపాడు, తుంగారం తదితదర గ్రామాలలో అత్యధికంగా జంతువుల వేట జరుగుతోంది.
- రెండేళ్ల క్రితం అబ్బుగూడెంలో వేటగాళ్ల మాంసంలో విషం కలపడంద్వారా రెండు చిరుతపులలను చంపారు.
- తాజాగా పోకలగూడెంలో వేటగాళ్ల ఏర్పాటు చేసిన విద్యుత్‌వైర్లు తగిలి బాదావత్ భద్రి(50) మృతిచెందిన సంఘటన జరిగింది.
- పోకలగూడెంలో అడవిపందులకోసం ఏర్పాటు చేసిన నాటుబాంబులను కొరికి కుక్క మృతిచెందింది.
- మహబూబ్‌నగర్‌లో వేటగాళ్ళు ఏర్పాటు చేసిన ఉచ్చులు,, నాటుతుపాకీలు, బాంబుల వల్ల అనేక మంది గాయపడ్డారు. పశువులు మృతి చెందాయి.
- జూలూరుపాడు మండలంలో వినోభానగర్, సూరారం, నల్లొండబూమ్, పాపకొల్లు, చూరారంలో అధికంగా అటవీజంతువులను వేటాడతారు. చూరారంలో ఏడాది క్రితం జంతువుల వేటకోసం అమర్చిన విద్యుత్‌వైర్లు తగిలి ఒక వ్యక్తి, రావంచంద్రాపురంలో నాటుబాంబుల వద్ద ఇద్దరు తీవ్రంగా గాయాలపాలైయ్యారు.
- ములకలపల్లి మండలంలోని రాసన్నపేట, కుమ్మరిపాడు, తోగ్గూడెం, తాళ్ళపాయి, గుండెళ్ళపాడు గ్రామాలలో వేట అధికంగా సాగుతోంది. రెండు సంవత్సరాలలో ఒక్కో గ్రామంలో ఒక్కరు చొప్పున ఐదుగురు మృతిచెందారు. మరికొందరు గాయపడ్డారు.

యథేచ్ఛగా మాంసం వ్యాపారం

స్థానిక వేటగాళ్ల పాటు ఏపీ నుంచి వేటగాళ్లు నియోజకవర్గంలోని పలు అటవీ ప్రాంతాలను జల్లెడపడుతున్నారు. వివిధ రకాలుగా జంతువులను వేటాడి మాంసాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తుంటారు. అటవీజంతువుల మాసం కిలో రూ.500 నుంచి 800వరకు విక్రయిస్తుంటారు. ఇతర ప్రాంతాలలో ఈ మాంసానికి మంచి డిమాండ్ ఉంది. దీంతో వేటగాళ్లు పెద్దఎత్తున అడవుల్లో మోహరించి వ్యాపారాన్ని సాగిస్తున్నారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలు, రాజధానికి కూడా ఈ ప్రాంతం నుంచి మాంసం సరఫరా అవుతోంది.

తాను తీసిన గోతిలోనే!

- అటవీ జంతువుల వేటకు వెళ్లి ఒకరి దుర్మరణం



రోదిస్తున్న కుటుంబ సభ్యులు, భద్రు మృతదేహం

చంద్రుగొండ, జనవరి2: అటవీ జంతువుల వేటకు వెళ్లి ఒకరు మృతి చెందారు. ఈ సంఘటన మంగళవారం చంద్రుగొండ మండలం పోకలగూడెంలో వెలుగు చూసింది. గ్రామానికి చెందిన బాదావత్ భద్రు(50), బాణోతు బంజా, గుగులోతు హనుమా, బాదావత్ భద్రు సోమవారం రాత్రి వంక నెంబర్ శివారులోని రాతిగుట్ట చెరువు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతానికి వేటకు వెళ్లారు. అక్కడ 11కెవి విద్యుత్‌లైన్‌కు తీగలు తగిలించారు. బైండింగ్ వైర్‌ను అటవీ ప్రాంతంలో అమర్చారు. ప్రమాదవశాత్తు వారు అమర్చిన తీగకు బాదావత్ భద్రు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని వారు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.మృతుడికి భార్య గాంగ్లి, కుమార్తె విజయ, కుమారులు లక్ష్మా, బాలాజీ ఉన్నారు. అటవీ ప్రాంతం నుంచి పొలాల్లోకి వచ్చే అడవి పందులు, దుప్పులు, కణుజులు లాంటివి వేటాడేందుకు విద్యుత్ వైర్లు అమర్చినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేసినట్లు ఎస్ఐ ప్రసాదు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్, డ్రైవర్‌పై కేసు

- విహారయాత్రలో విషాదంఘటనపై చర్యలు
- ఆసుపత్రి వద్ద మిన్నంటిన రోదనలు

అశ్వారావుపేట రూరల్, జనవరి 02: అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి వద్ద విద్యుదాఘాతంతో విద్యార్థి చనిపోయిన ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఫిర్యాదు మేరకు కామారెడ్డి జిల్లా బీచ్‌కుండా మండలం శ్రీరేణుకా ఓకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ వి.మహేందర్, తుఫాన్ వాహన డ్రైవర్ ఎస్.సాయిబాబాపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకరరావు తెలిపారు. మృతదేహానికి మంగళవారం అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

ఫోన్‌చేసిన అరగంటలోనే..

'అరగంట క్రితమే ఫోన్ చేశావు...అమ్మా భద్రాచలం వెళుతూ అశ్వారావుపేటలో ఆగాము.. రాముడిని దర్శించుకుని రాత్రికి చేరతానన్నావు.. ఇంతలోనే ఇంటికి చేరకుండానే కానరాని లోకాలకు వెళ్లావా కొడుకా' అంటూ సందీప్ తల్లి శవంపై పడి రోదించిన తీరు అందరినీ కన్నీరు పెట్టించింది. సందీప్ మృతివార్త తెలుసుకున్న తల్లిదండ్రులు విఠల్, లక్ష్మీ, తమ్ముడు సతీశ్‌తో బంధువులు పెద్దఎత్తున సోమవారం రాత్రి ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. మార్చురీలో విగతజీవిగా ఉన్న సందీప్‌ను చూసి.విలపించారు. పండుగకు కరీంనగర్‌లో ఉన్న మామయ్య ఇంటికి వెళదామంటూ చెప్పిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లాడంటూ తల్లి గుండెలు పగిలేలా రోదించారు. కుటుంబానికి ఆసరాగా ఉంటాడనుకున్న కొడుకు విషాదాన్ని మిగిల్చాడని విలపించారు. కుటుంబసభ్యులు మంగళవారం సంఘటనా ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- దైవదర్శనానికి వెళ్లొస్తుండగా ఘటన



అరుణ(ఫైల్)

కల్లూరు, జనవరి 02: ఏపీలోని కృష్ణాజిల్లా జి.కొండూరు మండల సమీపాన ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కల్లూరుకు చెందిన మహిళ ఒకరు మృతి చెందారు. కల్లూరుకు చెందిన మిట్లపల్లి రామకృష్ణ, అరుణ(28) దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి విజయవాడ వెళ్లారు. నూతన సంవత్సరం సందర్భంగా కనకదుర్గామాత ఆలయంలో పూజలు జరుపుకొన్నారు. తిరుగు ప్రయాణంలో స్వగ్రామమైన కల్లూరుకు వస్తుండగా కృష్ణాజిల్లా జి.కొండూరు వద్ద ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయిన క్రమంలో కారు పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో అరుణ మృతి చెందింది. ఈ సమయంలో కారులో ఉన్న భర్త రామకృష్ణ కొంత సమయానికి తేరుకుని అద్దాలు పగులకొట్టి పిల్లలను బయటకు తీసుకువచ్చాడు. రామకృష్ణ కల్లూరులోని వేణుగోపాల రైస్ మిల్లులో పార్టనర్‌గా ఉన్నారు.

మందుబాబులకు రూ. 82,500 జరిమానా

ఖమ్మం క్రైం, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల్లో మద్యంతాగి వాహనాలు నడుపుతూ పట్టుబడినవారికి జడ్జి రూ. 82500 జరిమానా విధించారు. డిసెంబర్ 31 రాత్రి పోలీసులు తనిఖీ నిర్వహించగా వీరు దొరికారు. వారిని మంగళవారం జిల్లా కోర్టులో హాజరు పర్చారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బి. సుబ్బలక్ష్మి నిందితులకు జరిమానా విధించారు. అనంతరం వారికి ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ జరిపారు.

ప్రతీనీటి బొట్టూ లెక్కే..!

- సాగర్‌నీటి వినియోగంపై లెక్కలకు సిద్ధం
- నేటినుంచి కేంద్ర జల సంఘం పర్యటన

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 2: నదీజలాల వినియోగంపై ఘర్షణలు లేకుండా నివారించేందుకు కేంద్ర జలవనరుల సంఘం సిద్ధమవుతోంది.ఇకనుంచి ప్రతీ నీటిబొట్టునూ లెక్కించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కొన్నేళ్లుగా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ, ఆంధ్రా ప్రభుత్వాలు కృష్ణానదీబోర్డుకు, కేంద్ర జలవనరుల సంఘానికి పరస్పర ఫిర్యాదులు చేస్తుండటం తెలిసిందే. ఈ నేపథ్యంలో వివాదం జఠిలం కాకుండా నిరోధించేందుకు అసలు నీటి వినియోగాన్ని , వృథాను అంచనా వేసేందుకు జలవనరుల సంఘం అనుమతి ఇచ్చింది. మంగళవారం బోర్డు సభ్యులు నాగార్జున సాగర్ డ్యాం నుంచి ఎడమ కాలువపై పర్యటించారు. సాయంత్రానికి సూర్యాపేట,ఖమ్మం జిల్లా సరిహద్దుకు చేరుకున్నారు.పరిశీలన జరిపిన వారిలో కేంద్ర జలసంఘం సభ్యులు కన్వీనర్ డిప్యూటీ డైరెక్టర్ ఆనంద్‌కుమార్,సహాయ సంచాలకులు కో కన్వీనర్ రమేష్‌బాబు, తెలంగాణ నుంచి ఈఈలు మంగళపూడి వెంకటేశ్వర్లు, అక్బర్ పాషా, ఆంధ్రా అధికారులు నూజివీడు డీఈ శ్రీనివాస్, కంచికచర్ల డీఈ పరమహంసారెడ్డి తదితరులు బృందంలో ఉన్నారు.

ఏడీసీపీ యంత్రంతో పరిశీలన

ఏడీసీపీ (ఎక్కౌటింగ్ డాప్లర్ కరెంట్ ప్రొఫైలర్)తో నదుల్లో జలవనరుల సంఘం సర్వేలను నిర్వహిస్తోంది. ఈ యంత్రాన్ని నదికి, కాలువకు రెండు చివరలకు తాడుతో కట్టి యంత్రానికి అనుసంధానం చేస్తారు. యంత్రానికి వైఫ్ ఇంటర్నెట్ కనెక్షన్‌తో అనుసంధానం చేసి కంప్యూటర్‌తో నిక్షిప్తం చేస్తారు. దాని సహాయంతో నది ఎంత లోతు ఉంది, ఎంత పరిమాణంలో నీరుంది అనే విషయాలను లెక్కకట్టి చూపిస్తుంది.

అదుపు తప్పిన ద్విచక్ర వాహనం: యువకుడి మృతి

ఖమ్మంక్రైం, జనవరి2: అతివేగం ఓ ద్విచక్ర వాహనదారుడి ప్రాణం తీసింది. నేపాల్‌కు చెందిన అభిరాం (20) అనే యువకుడు రెండు నెలలుగా ఖమ్మం బస్టాండ్ సెంటర్‌లోని మెడికల్ దుకాణంలో పనిచేస్తున్నాడు.. సోమవారం రాత్రి పన్నెండు గంటల సమయంలో మయూరి సెంటర్ నుంచి మామిళ్లగూడెం వైపు వేగంగా వెళుతున్నాడు. ఈక్రమంలో వాహనం మలుపు వద్ద అదుపు తప్పి ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ గోడను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు. మెడికల్ షాపు యజమాని హరీష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అడ్తీ లైసెన్సుల జీవోను రద్దుచేయాలి

● కోట్లల్లో నష్టపోయింది కమీషన్ వ్యాపారులే ● ఖమ్మం చాంబర్ అధ్యక్ష, కార్యదర్శులు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 2: అడ్తీ వ్యాపారులకు సంబంధించి మార్కెటింగ్‌శాఖ గతఏడాది డిసెంబరు 27న విడుదల చేసిన జీవో 58ని రద్దు చేయాలని ఖమ్మం చాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు నరేష్‌కుమార్, గొడవర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. కొత్త లైసెన్సుల జీవో విధానంతో అడ్తీ వ్యాపారవర్గానికి నష్టమే తప్ప.. రైతులకు ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. రెన్యూవల్ సమయంలో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందన్నారు. మార్కెట్‌లో డిపాజిట్‌పెట్టుకునే నగదును రైతులకు ఇవ్వడంతో ఉపయోగం ఉంటుందన్నారు. మార్కెట్ కమిటీ వ్యవస్థలో రైతులకు కమీషన్‌దారు అడ్తీవ్యాపారి ఏరోజు నిల్వలు ఉంచలేదని, ఏరోజుకారోజు నగదును చెల్లించుకుంటూ వస్తున్నామన్నారు. జీవోని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు ప్రవీణ్, సహాయకార్యదర్శి రమేష్, గౌరవాధ్యక్షుడు కోదండరాములు, దిగుమతిశాఖ అధ్యక్ష,కార్యదర్శులు యుగంధర్, రామారావు, కార్యవర్గ ఈసీ సభ్యులు వెంకటరామారావు, ఏవీఆర్, మోహన్‌రావు, ఉప్పలరావు, నర్సింహారావు, నర్సింహారావు, సుధీర్‌కుమార్, పాపారావు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.




సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● భద్రాచలం రామయ్య

తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	19
వందగదుల సదనం	62	43
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	13
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..



దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	08

నిత్య పూజలు

- *తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.*
- *5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.*
- *6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.*
- *ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.*
- *7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.*
- *10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.*
- *సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.*

సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300

నేడు రాష్ట్ర స్థాయి టీ-20 క్రికెట్ పోటీలు ప్రారంభం

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జనవరి 2: క్రికెట్ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నా మని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ప్రకాశం మైదానంలో టీ-20 క్రికెట్ పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్ర మాజీమంత్రి జి. వెంకటస్వామి స్మారకా ర్థం జి. వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ టీ-20 (టీటీ 20ఎల్)ను డిసెంబరు 22న సికింద్రాబాద్‌లో జింఖానా స్టేడి యంలో ప్రారంభించారని గుర్తుచేశారు. ఐపీఎల్ తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాలో జట్లు పాల్గొం టున్నాయని తెలిపారు. మొత్తం 135 మ్యాచ్‌లను నిర్వహిస్తుండగా, వాటిలో 52 మ్యాచ్‌లు వివిధ జిల్లాల్లో 83 మ్యాచ్‌లు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారన్నారు. కొత్తగూడెం లో ఈ నెల 3, 4, 5 తేదీల్లో నిర్వహించే ఈ పోటీల్లో నాలుగు జిల్లాలు పాల్గొంటున్నాయన్నారు. గెలుపొందిన వారు ఈ నెల 9, 10తేదీల్లో సిద్ధిపేటలో సెమీ ఫైనల్స్‌లో పాల్గొంటారని, ఫైనల్స్ మ్యాచ్ ఫిబ్రవరి 15న రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం - హైదరాబాద్‌లో జరుగుతుందని తెలిపారు. ఈ టీ-20 క్రికెట్ పోటీల్లో సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లాల జట్లు పాల్గొంటాయన్నారు. 3న భద్రాద్రి కొత్తగూడెం వర్సెస్ సూర్యాపేట, ఖమ్మం వర్సెస్ మహబూబాబాద్, 4న భద్రాద్రి కొత్తగూడెం వర్సెస్ మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం వర్సెస్ ఖమ్మం జట్లలో ఆరు మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఘనంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



ఏర్పాట్లను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు



[redacted] **పంటల ధరలు** క్వింటాలుకు రూపాయల్లో

పంట	కనిష్ఠం	గరిష్ఠం
పత్తి	4,300	5,100
మిర్చి	7,500	9,000
మిర్చి (తాలు)	4,000	4,000
కందులు	3,100	4,080
మిర్చి (ఏసీ)	6,500	8,800
పెసలు	2,850	4,200
మినుములు	-	-
మొక్కజొన్న	1,160	1,160
వేరుశనగ	2,800	2,800

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

- గురుకుల సొసైటీ జిల్లా సమన్వయకర్త రత్నకుమారి



కొణిజర్ల, జనవరి 2: గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో 2018-19 సంవత్సరానికి ప్రవేశానికి దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు గిరిజన గురుకుల సొసైటీ జిల్లా సమన్వయకర్త పి రత్నకుమారి మంగళవారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 31జిల్లాల గిరిజన బాలుర విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఫిబ్రవరి నాలుగున నిర్వహించే ప్రవేశ పరీక్షకు హజరు కావాలని సూచించారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య, వసతి, స్టడీ మెటీరీయల్ ఉచితంగా అందించడమే కాకుండ ఐఐటీ, నీట్, ఎంసెట్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లంబాడాలను తొలగించే వరకూ ఉద్యమం

- ఎస్టీ జాబితానుంచి తొలగించేవరకు ఆందోళన
- ఆదివాసీ ఎమ్మెల్యేలు భాగస్వామ్యం కావాలి
- జేఏసీ సంఘాల రాష్ట్ర చైర్మన్ నాగేశ్వరరావు

కొత్తగూడెం టౌన్, జనవరి 2: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు విస్మరించమని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నామని, ఆదివాసీ ఎమ్మెల్యేలు భాగస్వామ్యం కావాలని ఆదివాసీ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2007నుంచి ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగ బద్ధంగా 342 జీవో ప్రకారం లంబాడాలు ఎస్టీ జాబితాలో గుర్తించలేదన్నారు. వారిని ఎస్టీలో కలుపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ఆధారాలు చూపిస్తారని, ఇప్పటికే సమాచార చట్టం ప్రకారం వివరాలు సేకరిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం కూడా పట్టించుకోవడంలేదని, ఉద్యమం తీవ్రతరమైతే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రత్యేక ఉద్యమాలు చేపట్టేందుకు ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తీర్మానాలు చేశామన్నారు. ఎనిమిది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో మహా ధర్నాలు, జనవరి 11న ఐటీడీఏలో ముట్టడి, 17న మేడారంలో ఆదివాసీ తెగల సమ్మేళనం, జనవరి 22న కలెక్టరేట్ కార్యాలయాల ముట్టడి, ధర్నాలు, ఫిబ్రవరి తొలి వారంలో ఆదివాసీలతో రౌండ్ టేబుల్ సమావేశాలు, ఫిబ్రవరి 22న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆదివాసీ ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు, లంబాడాలకు మధ్య జరుగుతున్న పోరులో పోలీసులు కూడా సమన్వయంగా వ్యవహరించాలని, గిరిజన ప్రాంతాల్లో విధించిన 144 సెక్షన్‌ను ఎత్తివేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు పూనెం రాంచందర్‌రావు, కాయం అరుణ, నాగబోయిన చంద్రయ్యదొర, సోము సత్యనారాయణ, సనప కోటేశ్వరరావు, కన్నెబోయిన వెంకట నర్సయ్య, శెట్టిపల్లి రజనిబాబు, బట్టు కనకరాజు, సోడె కేశవ్, ఎట్టి శ్రీనివాస్‌రావు, పెండెకట్ల యాకయ్య, శివ, పూనెం నాగేశ్వరరావు, సురేందర్, సుధాకర్, వజ్జా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదివాసీ నాయకుడు నాగేశ్వరరావు

మారిందేమీ లేదు..

- ఎమ్మెల్యే మదన్‌లాల్ దత్తత గ్రామంలో సమస్యల తిష్ట
- అవస్థలు పడుతున్న తనికెళ్ల వాసులు



తనికెళ్ల గ్రామం వ్యూ

కొణిజర్ల, జనవరి 2: తమ గ్రామాన్ని ఎమ్మెల్యే దత్తత తీసుకొని రెండున్నరేళ్లు గడుస్తున్నా.. అప్పటికీ ఇప్పటికీ వచ్చిన మార్పు పెద్దగా ఏమీ లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామస్థులు. వైరా శాసన సభ్యుడు మదన్ లాల్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. కానీ.. ఇప్పటి వరకూ అభివృద్ధి చేసింది అంతంతమాత్రమే అనే విమర్శలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

అంతంతే..

తనికెళ్లలో సుమారు 8వేల మంది జనాభా ఉంది. గ్రామంలోని 14 వార్డుల్లో సమస్యల్లో తిష్టవేశాయి. అంతర్గత రహదారులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే వీధులన్నీ బురదతో నిండిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తాగునీటి సమస్య సైతం గ్రామాన్ని వేధిస్తోంది. ఎస్సీకాలనీ, బీసీ కాలనీలో ఇళ్లపై నుంచి వెళ్లిన 11కేవీ విద్యుత్ లైన్ తొలగించాలని, పంచాయతీ భవనం పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు. కానీ.. గ్రామంలో ఇప్పటి వరకూ నాలుగు సిమెంట్ రోడ్లు, బీసీకాలనీలో కొత్తగా విద్యుత్‌కేబుల్ వైరు వేయించడం మాత్రమే చేశారని గ్రామస్థులు చెబుతున్నారు.

తాగునీటికీ కటకటే..

బీసీకాలనీలో, ఎస్సీకాలనీలతోపాటు, గ్రామంలోని పలు వీధుల్లో సిమెంట్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గంగెడ్ల పాడు కాలనీలో ఒక్క సిమెంట్ రోడ్డు కూడా లేదు. వర్షాకాలం వచ్చిందంటే బురద నిండిన రోడ్లపై నడవలేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.. ఇక తాగడానికి కూడా సరిగా నీళ్లు లేవని ఆవేదన చెందుతున్నారు. వైరా నుంచి వచ్చే నీళ్లే వాడుకోవాలసి వస్తుందని, అవి తాగటానికి ఏ మాత్రం పనికిరావడంలేదని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో తాగునీటి కోసం చాలా దూరం వెళ్లాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. చివరి వీధుల్లో విద్యుత్‌స్తంభాలు లేకపోవడంతో.. రాత్రివేళ జనం ఇబ్బందులు పడుతున్నారు. కాలిబాటల వెంట పాములు సంచరిస్తున్నాయని, చీకటైతే బయటకు వెళ్లాలంటేనే ఆలోచించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇక, గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కూడా ముందుకు సాగడం లేదు. ఇప్పటికైన ఎమ్మెల్యే స్పందించి, దత్తత గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

దత్తత గ్రామం చూద్దాం రండి..



వర్షాకాలంలో బీసీకాలనీ రోడ్డు పరిస్థితి (ఫైల్)

మార్పు కనిపించట్లేదు..

అప్పికట్ల రామారావు, స్థానికుడు



గ్రామంలో సమస్యలు అలాగే ఉన్నాయి. దత్తత గ్రామంగా ప్రకటించిన తర్వాత మార్పు ఏమీ కనిపించడం లేదు. వైరా నుంచి మురుగు నీరు వస్తోంది. ఇది రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి. గ్రామంలో సిమెంట్ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రజలు కోరుకున్న అభివృద్ధి వచ్చినప్పుడే సంతోషపడతారు.

సమస్యలు పరిష్కరించాలి..

సాంబయ్య, స్థానికుడు



గంగెడ్లపాడు కాలనీలో తాగునీటి సమస్య ఉంది. మంచినీటి కోసం చాలా దూరం వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది. కొన్ని బజార్లలో వీధిలైట్లు లేవు. దీంతో.. రాత్రిపూట పాముల భయం వెంటాడుతోంది. అదేవిధంగా ఈ కాలనీలో ఒక్క సిమెంట్ రోడ్డుకూడా లేదు. ఎమ్మెల్యే స్పందించి, ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.

ఇక నిగ్గుతేల్చేదిక్కడే..!



- ఖమ్మంలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటుకు నిర్ణయం
- రూ.50 లక్షలు కేటాయించిన ప్రభుత్వం
- ల్యాబ్‌లో ఎస్పీ, ఏఎస్పీ కేడర్ అధికారి

(ఆంధ్రజ్యోతి - ఖమ్మం) రోజురోజుకూ నేరాలు పెరిగిపోతున్నాయి. నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో క్రైమ్‌లకు పాల్పడుతున్నారు. తెలివిగా వ్యవహరిస్తూ ఎలాంటి ఆధారాలూ లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి క్లిష్టమైన కేసులను చేధించేందుకు పోలీసులు ఆశ్రయించే విభాగం 'ఫోరెన్సిక్'. అంతటి ముఖ్యమైన ఫోరెన్సిక్ ల్యాబ్‌లను జిల్లాల్లో కూడా ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలోనూ ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

అత్యంత కీలకం..

ప్రస్తుత టెక్నాలజీమయ ప్రపంచంలో నేరగాళ్ల పంథా మారింది. నేరస్థులు విభిన్న మార్గాల్లో నేరాలకు పాల్పడుతూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. తెలివితేటలతో ఆధారాలను మాయం చేయడానికి కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. వీరి భరతం పట్టేందుకు పోలీసులు ప్రయోగించే అత్యంత కీలకమైన అస్త్రం ఫోరెన్సిక్ సైన్స్. జరిగిపోయిన సంఘటనలకు సంబంధించిన ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, పరిశీలించేదే ఫోరెన్సిక్ విభాగం. ఇది నేర పరిశోధన కోసం సాక్ష్యాలను సేకరించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. సంఘటనా స్థలంలో లభించిన తల వెంట్రుకలు, వేలిముద్రలు, రక్తపు చుక్కలు, గోళ్లు వంటి చిన్న ఆధారాలతో కూడా కీలక సాక్ష్యాలను రూపొందించి నేరస్థులను కటకటాల వెనక్కు పంపగలిగే శాస్త్రమిది. స్కానింగ్, ఎలక్ట్రిక్ మైక్రోస్కోప్, ఎక్స్‌రే, పౌడర్ డిఫ్రాక్షన్ల సాంకేతిక పరిజ్ఞానం ఫోరెన్సిక్ మెడిసిన్‌లో ప్రధానమైనవి. శరీరంలో విషపదార్థాలు ఎంత పరిమాణంలో ఉన్నాయో.. విశ్లేషించడం, చాకచక్యంగా దొంగనోట్లను పట్టుకోవడం, రక్తపరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులను గుర్తించడం మొదలైన నేరపరిశోధనలన్నీ సైన్స్‌పైనే ఆధారపడుతుంటాయి.

విచారణ వేగిరం..

ఇప్పటి వరకు జిల్లాలో జరిగేటువంటి నేరాలను అదుపు చేసేందుకు పోలీసు శాఖ సాంకేతికతను విరివిగా ఉపయోగించుకుంటోంది. హాక్‌ఐ, ఫింగర్‌ప్రింట్ యాప్, ఇతరత్రా సైబర్ నేరగాళ్లను పట్టుకోవడం వంటి విషయాల్లో జిల్లా పోలీసు అధికారులు ముందంజలోనే ఉన్నారు. అయితే.. ఇన్నాళ్లు పెద్ద పెద్ద నేరాలు జరిగినప్పుడు నేరస్థులు ఆధారాలను మాయం చేసినటువంటి కేసులను జిల్లా పోలీసులు చేధించడం కాస్తంత ఆలస్యమయ్యేది. పెద్ద నేరాలకు సంబంధించిన క్లూస్ సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి, అక్కడి నుంచి రిపోర్టు వచ్చే వరకు కేసు ముందుకు కదలడం కష్టతరంగా ఉండేది. రాష్ట్రంలో కేవలం హైద్రాబాద్‌లో మాత్రమే ఫోరెన్సిక్ ల్యాబ్ ఉంది. జిల్లాలో జరిగే నేరాల వివరాలు అక్కడి నుంచి వచ్చే వరకు ఆగాల్సి ఉండేది. అయితే.. ప్రస్తుతం జిల్లాల్లోనూ ఫోరెన్సిక్ లాబ్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మూడు ల్యాబ్‌ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. వాటిల్లో జిల్లాకు స్థానం దక్కడం విశేషం. కాగా.. ఇక నుంచి ఖమ్మం జిల్లాతోపాటుగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చేరాల్సిన చిన్నపాటి కేసులన్నింటికీ ఇక్కడే పరిష్కారం లభించనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటుగా చుట్టుపక్కల జిల్లాలైన వరంగల్, నల్గొండకు సంబంధించిన కేసులను కూడా జిల్లాలో ఏర్పాటు చేసే ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కాగా దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు కేటాయించగా, జిల్లా పోలీసు అధికారులు స్థలం కోసం అన్వేషిస్తున్నట్టు తెలుస్తోంది.

మూడు విభాగాల ఏర్పాటు..

నేరస్థుల భరతం పట్టే ఫోరెన్సిక్ సైన్సులో ఫోరెన్సిక్ ఆర్కియాలజీ, ఫోరెన్సిక్ సైకాలజీ, మెడిసిన్, లింగ్విస్టిక్స్, సిరియాలజీ, కంప్యూటింగ్, కంప్యూటర్ ఫోరెన్సిక్స్, సైబర్ ఫోరెన్సిక్స్, ఫోరెన్సిక్ అకౌంటింగ్ అండ్ ఫ్రాడ్ ఎగ్జామినర్, ఫోరెన్సిక్ గ్రాఫాలజీ, ఫొటోగ్రఫీ, ఆడియో అండ్ వీడియో ఎనాలసిస్, సెల్‌ఫోన్ ఫోరెన్సిక్, ఫోరెన్సిక్ ఒడంటాలజీ, ఎంటమాలజీ, మెడిసిన్ అండ్ టాక్సికాలజీ, వైల్డ్‌లైఫ్ ఫోరెన్సిక్ వంటి విభాగాలు ఉన్నాయి. అయితే.. వీటిల్లోంచి కేవలం మూడు విభాగాలు మాత్రమే డిస్ట్రిక్ ఫోరెన్సిక్ లాబ్ (డీఎఫ్ఎస్ఎల్)లో ఏర్పాటు చేయనున్నారు. వాటిల్లో టాక్సికాలజీ, బయాలజీ, సిరియాలజీ విభాగాలను జిల్లాలో ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఆయా విభాగాల ద్వారా బ్లడ్ గ్రూప్ ఏంటీ, ఏ పాయిజన్ తీసుకుని చనిపోయారు? కాల్చుకుని చనిపోవడానికి కారణాలు ఏంటి? వంటి అంశాలను హైద్రాబాద్‌కు రిపోర్టు పంపకుండానే జిల్లాలో ఏర్పాటు చేసే ఫోరెన్సిక్ ల్యాబ్‌లోనే తెలుసుకోవచ్చు.

ఎస్పీ, ఏఎస్పీ స్థాయి అధికారితో మానిటరింగ్..

జిల్లాలో ఏర్పాటు చేసే డీఎఫ్ఎస్ఎల్‌లకు అధారిటీగా రీజినల్ డైరెక్టర్ ఉంటారు. ఆ పోస్టులలో ఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి వ్యక్తులు మానిటరింగ్ చేస్తూ ఉంటారు. వీరితోపాటుగా మరో 15మందికి పైగా ల్యాబ్‌లో పనిచేయనున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఫోరెన్సిక్ ల్యాబ్‌కు సంబంధించి ఏపీ పునర్విభజన చట్టం 10వ షెడ్యూల్ అడ్డుగా ఉండటంతో ఫోరెన్సిక్ ల్యాబ్‌లలో ఇన్నాళ్లు నియామకాలు చేపట్టలేదు. అయితే.. ప్రభుత్వం జిల్లాలో ఏర్పాటు చేసే డిస్ట్రిక్ ఫోరెన్సిక్ లాబ్ (డీఎఫ్ఎస్ఎల్)లు తెలంగాణకు సంబంధించినవే కాబట్టి.. సిబ్బందిని నియమించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. చిన్న చిన్న విషయాలకు కూడా హైద్రాబాద్ వరకు రావాలంటే వ్యయప్రయాసలతో కూడుకున్న పని, అంతేకాదు ఆయా.. కేసులకు సంబంధించి పోస్టుమార్టం దగ్గర నుంచి రిపోర్టు రావడం, అక్కడి మళ్లీ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఎగ్జామినేషన్ చేయడం, దాని రిపోర్టు పంపడంతో సమయం వృథా అవుతోంది. దీనివల్ల కేసులు పెండింగ్‌లో ఉంచాల్సిన పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం డీఎఫ్ఎస్ఎల్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అధికారులు అంటున్నారు. అయితే, డాక్యుమెంట్ పనులు, వెపన్ సంబంధిత కేసులను మాత్రం హైద్రాబాద్‌కు పంపించాల్సి ఉంటుందని చెబుతున్నారు.

ఆదర్శ గ్రామం రామన్నపాలెం

- నూరు శాతం మరుగుదొడ్లు, ప్రతీ ఇంట్లో గ్యాస్ సిలిండర్
- ఓడీఎఫ్ గ్రామంగా నేడు ప్రకటించనున్న అధికారులు

వేంసూరు, జనవరి 2: మండలంలోని రామన్నపాలెం గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలిచింది. నూరు శాతం మరుగుదొడ్ల నిర్మితమైన ఈ పంచాయతీలోని ప్రతీ ఇళ్లు గ్యాస్ కనెక్షన్ కలిగి ఉంది. గ్రామాభివృద్ధిలో మండలంలోనే ఆదర్శంగా నిలిచిన రామన్నపాలెంను నేడు ఓడీఎఫ్ గ్రామంగా అధికారులు ప్రకటించనున్నారు.

కలిసి కట్టుగా..

పంచాయతీ పరిధిలోని పది వార్డుల్లో 1610 మంది జనాభా, 1171 మంది ఓటర్లు ఉన్నారు. కుటుంబాల పరంగా చూస్తే 590 ఉన్నాయి. ఈ గ్రామంలో అంతర్గత రహదారులు, డ్రెనేజీల నిర్మాణాలు పూర్తయ్యాయి. గ్రామంలో ప్రతివీధిలోని కరెంట్ స్తంభాలకు ఎల్‌ఈడీ బల్బులను అమర్చారు. తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేశారు. బోర్లను తవ్వించి, మోటార్లను అమర్చడంతో పాటు చేతిపంపులను ఏర్పాటు చేశారు. పంచాయతీ అభివృద్ధి, ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో సీసీ రోడ్లు నిర్మించారు. పంచాయతీ సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ప్రభుత్వం నుంచి రూ.9లక్షల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఎస్సీ, బీసీ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆరుబయట చెత్త వేయకుండా స్వచ్ఛ భారత్‌లో భాగంగా పంచాయతీకి చెత్తను స్వీకరించే రిక్షాలు మంజూరు కావడంతో ఆరుబయట చెత్తను వేయకుండా గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచారు. అదేవిధంగా ప్రతీ ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని, ఆదర్శంగా నిలిచారు. దీంతో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం, గ్యాస్ కనెక్షన్లు కలిగి ఉండడంతో ఓడీఎఫ్ గ్రామంగా బుధవారం అధికారికంగా ప్రకటించనున్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించారని మరిన్ని నిధులు మంజూరు చేస్తే గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడతామని ఎంపీడీవో గోవిందరావు, ఈవోఆర్డీ బి.అశోక్, సర్పంచి కుక్కపల్లి నాగమణి అంటున్నారు.



రామన్నపాలెం ముఖద్వారం



పక్కా ఇల్లు లేకున్నా.. మరుగుదొడ్డి నిర్మించుకున్న దృశ్యం

రామన్నపాలేన్ని ఆదర్శంగా తీసుకోవాలి..

- బండి గోవిందరావు, ఎంపీడీవో, వేంసూరు



మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ రామన్నపాలెంను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధిలో ముందుండాలి. నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి, ప్రతీ ఇళ్లు గ్యాస్ కనెక్షన్‌ను పొంది, ఓడీఎఫ్ గ్రామంగా ఎంపికకావడం సంతోషంగా ఉంది.

అభివృద్ధికి సహకరించిన అందరికీ అభినందనలు

- ఎస్.రాజగోపాల్‌కృష్ణ, పంచాయతీ కార్యదర్శి, రామన్నపాలెం



రామన్నపాలెం గ్రామంలో అభివృద్ధికి సహకరించిన గ్రామస్థులు అందరికీ అభినందనలు. గ్రామంలో ప్రతీ ఒక్కరూ అభివృద్ధి కోసం ఒక మాటగా నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకుని, ప్రతీ ఇంటికి గ్యాస్, నల్లా కనెక్షన్లు పొంది, ఆదర్శంగా నిలవడం సంతోషంగా ఉంది. ఇంటి పన్నుల వసూళ్లలో కూడా గ్రామస్థుల సహకారం మరువలేనిది.

నిధులు మంజూరు చేయాలి..

- కుక్కపల్లి నాగమణి, సర్పంచ్, రామన్నపాలెం



రామన్నపాలెంను ఓడీఎఫ్‌గా ప్రకటించడం సంతోషంగా ఉంది. పంచాయతీ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నాం. గ్రామంలోని రామన్నపాలెం-కారాయిగూడెం రోడ్డు, రామన్నపాలెం-కందిమళ్ల వాగు రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి. గ్రామాభివృద్ధికి సహకరించిన గ్రామస్థులకు, అధికారులకు కృతజ్ఞతలు.

క్రీడాభివృద్ధికి సహకారం

- రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవంలో ఏసీపీ నరేష్‌రెడ్డి



బెలూన్లు ఎగురవేస్తున్న దృశ్యం

ఖమ్మంస్పోర్ట్స్, జనవరి 2: క్రీడల అభివృద్ధికి పోలీస్‌శాఖ సహకారం అందిస్తుందని రూరల్ ఏసీపీ నరేష్‌రెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని పెవిలియన్‌గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీనియర్ పురుషులు, మహిళలు బాస్కెట్‌బాల్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. తొలుత బాస్కెట్‌బాల్ కోచ్, మాజీ శాట్స్ డీడీ జుజ్జూరు సారయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పోటీలు నిర్వహించే ప్రాంగణానికి నిర్వాహకులు సారయ్య పేరు పెట్టారు. అనంతరం క్రీడాపతాకాన్ని ఎగురవేసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించడం ద్వారా పోలీస్ ఉద్యోగాల్లో సత్తా చాటుతారని, క్రీడా కోటా ద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని సూచించారు. బాస్కెట్‌బాల్ క్రీడా ప్రపంచం మొత్తం ప్రాచుర్యం ఉన్న క్రీడ అని, చిన్నతనం నుంచే ఈ క్రీడను అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ నార్మన్ ఐసాక్, అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఎంవీ రమణ, వరంగల్ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ములంగి ప్రతాపరెడ్డి, నగర సీఐలు రాజిరెడ్డి, నాగేంద్రచారి, కార్పొరేటర్ నాగండ్ల దీపక్‌చౌదరి, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ పీవీ రమణ పాల్గొన్నారు.

తొలిరోజు విజేతలు వీరే..

పురుషుల విభాగంలో రంగారెడ్డిజిల్లా జట్టు నల్గొండ జట్టుపై 85-48 స్కోరు తేడాతో గెలుపొందింది. వరంగల్‌జట్టు నిజామాబాద్ జట్టుపై 71-46 స్కోరు తేడాతో విజయం సాధించారు. ఖమ్మంజట్టు మహబూబ్‌నగర్ జట్టుపై 46-43 స్కోరుతేడాతో విజయం సాధించింది.



మాట్లాడుతున్న ఏసీపీ నరేష్‌రెడ్డి



మ్యాచ్ కొనసాగుతున్న దృశ్యం

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
   1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసబంధం ఉంటుంది
   2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది
2. శీర్షికా పద్ధతిలో లోపం
   1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
   2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
   3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
   4) పైవన్నీ
3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
   1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
   2) విద్యార్థికి విసుగు రావచ్చు
   3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
   4) మనో వైజ్ఞానికంగా తగినది
4. శీర్షికా పద్ధతిలో లాభం?
   1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
   2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు
5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
   1) మనో వైజ్ఞానిక ఆధారాలు
   2) అభ్యసన అనుభవాలు
   3) భాషా శైలి 4) విజయ జ్ఞానం
6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
   1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
   2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
   3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
   4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి
7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
8. కిందివాటిలో రచయిత లక్షణం?
   1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
   2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
   3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
   4) పైవన్నీ
9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
   1) ఉపయోగితా సూత్రం
   2) సమైక్యతా సూత్రం
   3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
   4) విరామ సమయ సద్వినియోగ సూత్రం
10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
   1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
   3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి
11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
   1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
   3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3
12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
   1) 100 మార్కులు 2) 140 మార్కులు
   3) 110 మార్కులు 4) 120 మార్కులు
13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
   1) 1200 మార్కులు 2) 300 మార్కులు
   3) 250 మార్కులు 4) 350 మార్కులు
14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
   1) 100 మార్కులు 2) 150 మార్కులు
   3) 200 మార్కులు 4) 50 మార్కులు
15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
   1) 40 మార్కులు 2) 100 మార్కులు
   3) 150 మార్కులు 4) 50 మార్కులు
16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
   1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
   3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి
17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
   1) చారిత్రక 2) శీర్షిక
   3) ఏక కేంద్ర 4) శాఖాంతర
18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజి సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
   1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
   2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
   3) గెస్టాల్ట్ వాదం
   4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
   1) శీర్షిక 2) ఏకకేంద్ర
   3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి
20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
   1) శీర్షిక 2) ఏక కేంద్ర
   3) రుతు క్రమ 4) సమైక్య
21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
   1) శీర్షిక 2) ఏక కేంద్రక
   3) రుతు క్రమ 4) సమైక్య
22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
   1) భావన 2) ప్రక్రియ
   3) శాఖాంతర 4) శీర్షిక
23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందింప చేసే పద్ధతి ఏది?
   1) భావన 2) ప్రక్రియ
   3) శాఖాంతర 4) శీర్షిక
24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
   1) భావన 2) ప్రక్రియ
   3) శాఖాంతర 4) శీర్షిక
25. COPES ముఖ్య ఉద్దేశం?
   1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
   2) మౌళిక భావనలను పెంపొందించడం
   3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం
26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
   1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
   3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
   1) లాటిన్ 2) గ్రీక్
   3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం
28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
   1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
   2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
   4) స్పియర్స్
29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
   1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
   2) వెన్నింగ్ హామ్
   3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్
30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
   1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
   3) కొఠారి కమిషన్ 4) వాగేల్
31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
   1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
   2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
   4) స్పియర్స్
32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
   1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
   3) జాకబ్ సన్ 4) ఎడ్వర్ట్ విక్టర్
33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
   1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
   3) జాతీయ విద్యా విధానం-1986
   4) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ-1977
34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
   1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
   3) సామాజిక వనరుల సద్వినియోగం
   4) చిన్న కుటుంబ భావన
35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
   1) 80, 20 2) 20, 80
   3) 70, 30 4) 50, 50
36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
   1) 3 2) 5 3) 7 4) 10
37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
   1) కొఠారి కమిషన్
   2) మాధ్యమిక విద్యా కమిషన్
   3) జాతీయ విద్యా విధానం-1986
   4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ
38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
   1) కృత్య కేంద్రీకృత సూత్రం
   2) సమైక్యతా సూత్రం
   3) అనుభవ సామర్థ్యం సూత్రం
   4) వ్యవస్థీకరణ సూత్రం
39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
   1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం
40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
   1) అనుభవ సామర్థ్య సూత్రం
   2) వ్యవస్థీకరణ సూత్రం
   3) దూరదృష్టి సూత్రం
   4) పరిరక్షణ సూత్రం



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
   1) వ్యవస్థీకరణ సూత్రం
   2) అనుభవ సామర్థ్య సూత్రం
   3) మార్పునకు అనువుగా ఉండటం
   4) ఏదీ కాదు
42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
   1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
   3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి
43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
   1) ఏక కేంద్ర 2) చారిత్రక
   3) ప్రక్రియ 4) శీర్షిక
44. అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
   1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
   3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి
45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
   1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
   3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి
46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
   1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
   3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
   1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
   3) తార్కి పద్ధతి 4) చారిత్రక పద్ధతి
48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
   1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
   3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి
49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
   1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
   3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి
50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
   1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
   3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	

మానసిక వికలాంగులకు అన్నదానం

మధిర, జనవరి 2: స్థానిక మానసిక సేవాసదనంలో విద్యార్థులకు టీఆర్ఎస్ నాయకుడు కుంచం కృష్ణారావు మంగళవారం అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి, సాయిభరత్, సతీష్‌కుమార్, కోటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

● వార్డుల విజిట్‌లో చైర్‌పర్సన్ నాగరాణి



రోడ్డుపై వేసిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులను పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్

మధిర, జనవరి 2: మధిర పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని నగరపంచాయతీ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి తెలిపారు. వార్డు విజిట్‌లో భాగంగా మంగళవారం పట్టణంలోని 13, 14, 15, 16, 17 డివిజన్లలో ఆమె పర్యటించి పారిశుధ్య అమలుతీరును పర్యవేక్షించారు. ఈసందర్భంగా వార్డుల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో కమీషనర్ దేవేందర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు

మధిర రూరల్, జనవరి 2: మధిర నియోజకవర్గ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నూతనసంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. అమరావతిలో ఏపీ సీఎం చంద్రబాబు చేతులమీదుగా మధిర యూనియన్ నాయకుల సమక్షంలో ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మధిర సంఘం నాయకులు వాసిరెడ్డి శివరామకృష్ణ, నలమల శ్రీనివాసరావు, భాస్కర్‌రావు, సూర్యప్రకాశరావు, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం, జనవరి 2: స్థానిక మండలవనరుల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను జిల్లా కార్యదర్శి రంగారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యాయులు పుల్లమ్మ, వెంకటేశ్వర్లు, రామారావు, టీవీ.కృష్ణారెడ్డి, సంగిరెడ్డి, వీరారెడ్డి, సీతారామిరెడ్డి, లింగయ్య, చిన్నప్ప, జీవరత్నం, శంకర్రావ్, స్వామి పాల్గొన్నారు.

ఫీజుల పెంపు మరింత భారమే..

మధిర, జనవరి 2: ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు మరింత పెంచుకొనే అవకాశం ఇచ్చేలా తిరుపతిరావు కమిటీ నివేదిక ఇవ్వటం సరైంది కాదు. ఇది తమపై మరింత భారం మోపటమే. ఇప్పటికే అధిక ఫీజులు కట్టలేక అవస్థలు పడుతున్నాం. మాపిల్లలను చదివించలేని పరిస్థితి వస్తుందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి ప్రజాగళం

● ఫీజులు పెంచితే చాలా ఇబ్బంది

మరీదు రమేష్, విద్యార్థి తండ్రి, బోనకల్



ప్రతియేటా పదిశాతం ఫీజులు పెంచితే చదివించటం కష్టతరమవుతుంది. పదిశాతం ఫీజులు పెంచేవిధంగా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వటం తల్లిదండ్రులపై ప్రభావం చూపుతుంది. ఫీజుల పెంపు సరికాదు.

● కమిషన్ సిఫారసులపై పునరాలోచించుకోవాలి

అమరేసి సాయికుమార్, డిప్లమా విద్యార్థి, బోనకల్



ప్రైవేట్ విద్యాసంస్థల్లో పదిశాతం ఫీజులు పెంచుకునేవిధంగా ప్రభుత్వానికి కమిషన్ నివేదిక ఇవ్వటం అందరినీ ఆందోళనకు గురిచేస్తున్నది. నివేదిక అంశాలపై మరోసారి పునరేకీకరణ జరగాలి. ఫీజులు పెంచటం వల్ల మధ్యతరగతి వరకు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

● నివేదికను ఆమోదించకూడదు

కొండూరు నాగేశ్వరరావు, విద్యార్థిని తండ్రి, ఎర్రుపాలెం



తిరుపతిరావు కమిటీ నివేదికను ప్రభుత్వం ఆమోదించకూడదు. ప్రజాగ్రహాన్ని గుర్తించి తిరస్కరించాలి. ఇప్పటికే మాపిల్లల ఫీజులు కట్టడం భారమైంది. అవి తగ్గించమని కోరితే మరింత పెంచేలా ఆలోచనలు చేయటం సరైందికాదు.

● ఫీజులు నిర్ణయించకుండా అడ్మిషన్లకు అనుమతేంటి?

తోట శ్రీనివాసరావు, విద్యార్థి తండ్రి, ఎర్రుపాలెం



ప్రైవేట్ విద్యాసంస్థల దందాను అరికట్టాల్సిన ప్రభుత్వం ఫీజులను నిర్ణయించకుండా అడ్మిషన్లకు అనుమతినివ్వటమేమిటి?. పెరిగిన ఫీజులు కట్టాలని పాఠశాలలవారు తమ పిల్లలపై ఒత్తిడి చేస్తే మేమేమి చేయాలి.

● అధిక ఫీజులను తగ్గించాలి

కిషోర్, విద్యార్థి, ఎస్ఎఫ్ఐ



ఇప్పటికే ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇవే మాతల్లిదండ్రులకు భారంగా మారాయి. ప్రభుత్వం స్పందించి మరింత పెంచకుండా ఉన్న ఫీజులను తగ్గించేలా నిర్ణయం తీసుకోవాలి.

పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి

ముదిగొండ, జనవరి 2: గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ఈవోఆర్డీ శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని కమలాపురం, పెద్దమండవ, వల్లభి, మల్లారం, చిరుమర్రి గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. మౌలిక వసతుల గురించి సర్పంచ్ బత్తుల వీరారెడ్డి మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసనాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లంకెల లక్ష్మి, వీరారెడ్డి పాల్గొన్నారు.

నేడు సీతారామచంద్రుల కల్యాణం

మధిర, జనవరి 2: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి మాసకల్యాణం నిర్వహిస్తున్నట్టు శ్రీసీతారామాచంద్రస్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసుల జనార్ధనాచార్యులు, శ్రీనివాసుల శేషాచార్యులు తెలిపారు.

సమస్యలపై టీమాస్ అధ్యయనం

ముదిగొండ, జనవరి 2: మండలపరిధిలోని కట్టకూరు, వనంవారి కృష్ణాపురం గ్రామాల్లో టీమాస్ ఆధ్వర్యంలో సమస్యలపై అధ్యయన కార్యక్రమాన్ని జిల్లా నాయకులు బంకా మల్లయ్య, వాసిరెడ్డి వరప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. రెండోతేదీ నుంచి 11వతేదీ వరకు మండలంలో సమస్యలన్నింటినీ సేకరించి 16, 17, 18తేదీల్లో టీమాస్ కమిటీలతో మండలకేంద్రాల్లో రిలే దీక్షలు, 19న వందలాదిమందితో మండల కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమాస్ నాయకులు సీహెచ్.అంజయ్య, కళ్యాణ్, ప్రభావతి, నాగరాజు, పి.నాగరాజు, కందుల భాస్కర్‌రావు, కొత్తూరు రామాచారి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

బోనకల్, జనవరి 2: స్థానిక టీఆర్ఎస్ కార్యాలయం వద్ద మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆపార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆపార్టీ మండలాధ్యక్షుడు బందం శ్రీను మాట్లాడుతూ పొలాలకు 24గంటల విద్యుత్ సరఫరా ఇవ్వడం చారిత్రాత్మకమన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కాకాని శ్రీను, మురళి, మోర్ల నర్సింహారావు, డేవిడ్, మురళి పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజు

ఎర్రుపాలెం, జనవరి 2: మండలపరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా కార్యకర్తలకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ ఆశాలు గర్భిణులకు అవగాహన కల్పించి కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, సీహెచ్‌వో ప్రసన్నకుమారి, విజయలక్ష్మి, సదాశివరావు, సత్యనారాయణ, జయలక్ష్మి సాయిరెడ్డి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9618415904
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

సినిమాలు

మధిర

● శాంతి	ఎంసీఏ
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	2 కంట్రీస్
● వాసవి	....

మధిర నగరపంచాయతీ సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం



20వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న రాంనర్సయ్య

మధిర రూరల్, జనవరి 2: మధిర నగరపంచాయతీలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి పాపినేని రామనర్సయ్య, నాయకుడు శీలం నర్సింహారావు ఆరోపించారు. మంగళవారం మధిరలోని 20, మడుపల్లిలోని 9వ వార్డులో సీపీఎం బృందం సమస్యలపై సర్వే నిర్వహించింది. ఈసందర్భంగా సీపీఎం నాయకుడు ఆయావార్డుల్లో తిరిగి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాపినేని రామనర్సయ్య, శీలం నర్సింహారావు మాట్లాడారు. మధిర నగరపంచాయతీలో డ్రెయినేజీల పరిస్థితి అస్తవ్యస్తంగా ఎక్కడ పడితే అక్కడ మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోందన్నారు. రెండోతేదీ నుంచి 11వతేదీ వరకు అన్నివార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న అనంతరం నగరపంచాయతీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు మందా సైదులు, మండవ కృష్ణారావు, నాగులవంచ రామారావు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి బాలాజీ

మధిర రూరల్, జనవరి 2: క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని మండల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాలాజీ కోరారు. మంగళవారం మాటూరుపేట పీహెచ్‌సీ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాధిగ్రస్థులకు ప్రతిరోజూ మందులివ్వటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు దానయ్య, భాస్కర్‌రావు, బాబూరావు, మరియరాణి, పద్మావతి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పుల్‌వీల్స్ ట్రాక్టర్లతో ధ్వంసమవుతున్న రోడ్లు

వైరా, జనవరి 2: పుల్‌వీల్స్ ట్రాక్టర్లతో బీటీ రోడ్లు ధ్వంసమవుతున్నాయి. పుల్‌వీల్స్ ట్రాక్టర్లు రోడ్డెక్కితే అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతి కార్యక్రమంలో హెచ్చరిస్తున్నారు. బీటీ రోడ్లపై తిరిగే పుల్‌వీల్స్ ట్రాక్టర్లపై కేసులు నమోదుచేయాలని పోలీసులను కూడా మంత్రి ఆదేశించారు. ఆర్అండ్‌బీ, పీఆర్ తదితరశాఖల అధికారులకు తుమ్మల స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అయినప్పటికీ రోడ్లపై పుల్‌వీల్స్ ట్రాక్టర్లు యథేచ్చగా తిరుగుతున్నాయి. బీటీ రోడ్లు ధ్వంసమవుతున్నాయి. పట్టించుకునేవారు కరువయ్యారు.

నీటి సరఫరాను పొడిగించాలి

8 వైరా ఆయకట్టు రైతుల వేడుకోలు 8 రిజర్వాయర్‌కు సాగర్ జలాలు విడుదల చేయాలి: టీడీపీ

వైరా, జనవరి 2: వైరా రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వలకు నీటి సరఫరాను పొడిగించాలని ఆయకట్టు రైతాంగం నీటిపారుదలశాఖ అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈనెల ఐదోతేదీ నుంచి నీటి విడుదల బంద్ చేయాలని అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని కోరుతుంది. మరో వారంరోజులపాటు ఇప్పటిమాదిరిగానే నాట్లు పూర్తయ్యేవరకు నిరంతరాయంగా నీటి సరఫరా కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తుంది. రిజర్వాయర్లో నీటిమట్టం 13అడుగులకు పడిపోవడం, సాగర్‌జలాలు మరికొంతకాలం వరకు వైరాకు వచ్చే పరిస్థితి లేకపోవటంతో ఉన్న నీటిని వృథా చేయకుండా పొదుపు చేసేందుకుగానూ ఐదునుంచి నీటి సరఫరా నిలిపివేసి ఆతర్వాత వారబందీ విధానంలో నీరు విడుదల చేస్తామని ఐబీ డీఈఈ పి.శ్రీనివాస్ ప్రకటించారు. రిజర్వాయర్ కుడి, ఎడమకాల్వల ఆయకట్టులో ఐదోతేదీ నాటికి వరినాట్లు పూర్తయ్యే పరిస్థితి లేదు. ఎడమకాల్వ మూడో నెంబర్ డిస్ట్రిబ్యూటరీ కిందనే ఇంకా సగం నాట్లు వేయలేదు. కుడికాల్వ చివరి గ్రామాలైన గొల్లపూడి, గన్నవరం, పాలడుగు, రాపల్లె తదితర గ్రామాలకు ఇప్పుడిప్పుడే నీరు చేరింది. కూలీల కొరత వల్ల నాట్లు ఆలస్యమవుతున్నాయి. ఇంకా 30శాతం భూముల్లో నాట్లు వేయాల్సి ఉంది. మూడురోజుల్లో అవి పూర్తికావటం అసాధ్యంగా ఉంది. అందువలన ఐదోతేదీ తర్వాత మరో వారంరోజులు నిరంతరాయంగా నీరు విడుదల చేస్తేనే పూర్తిస్థాయిలో నాట్లు పూర్తవుతాయని అందువలన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

వైరాకు సాగర్‌జలాలు విడుదల చేయాలి: టీడీపీ

వైరా రిజర్వాయర్‌కు వెంటనే సాగర్‌జలాలు విడుదల చేయాలని, వరినాట్లు పూర్తయ్యేవరకు వైరా ఆయకట్టుకు నీరు సరఫరా చేయాలని మండల తెలుగురైతుసంఘం సమావేశం కోరింది. ఆసంఘం అధ్యక్షుడు కొణిధన వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం ఆసమావేశం జరిగింది. రిజర్వాయర్ నీటిమట్టం గణనీయంగా తగ్గిందని అందువలన వెంటనే సాగర్‌జలాలు విడుదల చేయాలని కోరింది. కుడి, ఎడమ కాల్వల కింద వరినాట్లు పూర్తయ్యే వరకు నీరు సరఫరా చేయాలని, ఐదోతేదీ నీటి బంద్ నిర్ణయాన్ని అధికారులు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. టీడీపీ మండలకమిటీ అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు, మాజీ అధ్యక్షుడు చింతనిప్పు మురళీధర్‌రావు, వైరా సొసైటీ మాజీ అధ్యక్షుడు మందడపు మధుసూదన్‌రావు, నాయకులు కిలారి సురేందర్, మోత్కూరి వెంకటేశ్వరరావు, బిళ్ళా నర్సింహారావు, రాయల నాగేశ్వరరావు, చావా ఉషారాణి పాల్గొన్నారు.

ప్రైవేట్ ఫీజుల పెంపుపై తీవ్ర వ్యతిరేకత



ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుపై తల్లిదండ్రులు సహా అన్ని వర్గాల వారిలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఫీజులు తగ్గించాలని ఒకవైపున కోరుతుంటే అందుకు విరుద్ధంగా ఫీజులు పెంపునకు ప్రభుత్వం అనుమతించటాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఫీజులు ఖరారుకాక ముందే అనుమతివ్వటాన్ని, విద్యాశాఖ ద్వంద్వ విధానాన్ని తీవ్రంగా నిరసించారు. ప్రైవేట్ దోపిడీకి ప్రభుత్వం బాసటగా నిలవటాన్ని తీవ్రంగా ఖండించారు.

-వైరా

ఆంధ్రజ్యోతి ప్రజాగళం

ప్రైవేట్ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి



సూర్యప్రకాశరావు, టీఎస్‌యూఎస్ జిల్లా అధ్యక్షుడు

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి. ఏటా 10నుంచి 20శాతం ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను పీల్చిపిప్పిచేస్తున్నాయి. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా, నోట్‌బుక్స్, యూనిఫాం ఇక్కడ కొనాలని, రకరకాల పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారు. మానిటరింగ్, పర్యవేక్షణ కోసం అధికారులు లేకపోవటంతో ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు.

ఫీజులు పెంపు సరైంది కాదు



టి.హన్మంతరావు, యూటీఎఫ్ వైరా మండల అధ్యక్షుడు

ప్రైవేట్ పాఠశాలల్లో ఏటా పదిశాతం ఫీజు పెంచుకోవాలనటం సరైంది కాదు. ఇప్పటికే పేద, మధ్యతరగతి ప్రజలు భరించలేనివిధంగా ఫీజులు ఉన్నాయి. కమిటీ సిఫార్సులు పూర్తిగా ప్రైవేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయి. వెంటనే ఆప్రతిపాదనలు విరమించుకోవాలి. ఫీజులు తగ్గించాలని, నియంత్రణవిధించాలని ఆందోళనలు చేస్తుంటే ఫీజు పెంపు సిఫారస్సులు చేయడం దుర్మార్గం.

ప్రైవేట్‌కు లొంగిపోయిన ప్రభుత్వం



నాగేశ్వరరావు, విద్యార్థి తండ్రి, వైరా

మేము ఒకవైపున ఫీజులు తగ్గించాలని కోరుతుంటే ప్రభుత్వం అందుకుభిన్నంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఏటా పదిశాం ఫీజులు పెంపునకు అనుమతించటం దుర్మార్గం. ప్రభుత్వం ప్రైవేట్ యాజమాన్యాలకు లొంగిపోయింది. తల్లిదండ్రుల సాధకబాధకాలను తుంగలో తొక్కింది. వెంటనే ఇప్పుడున్న ఫీజులను తగ్గించాలి.

అత్యంత దుర్మార్గం



రాయల రమేష్, విద్యార్థి తండ్రి, రెబ్బవరం

ప్రైవేట్ పాఠశాలల్లో ఏటా పదిశాతం ఫీజులు పెంచుకోవచ్చని తిరుమలరావు కమిటీ సిఫారస్సులు అత్యంత దుర్మార్గం. ఇప్పటికే పేద, మధ్యతరగతికి చెందిన తాము ఫీజులు చెల్లించలేకపోతున్నాం. ఓవైపున ఫీజులు తగ్గించాలని కోరుతుంటే మరోవైపు ఫీజులు పెంపునకు ప్రభుత్వం అనుమతులివ్వటం సిగ్గుచేటు. కమిటీ సిఫార్సులను రద్దుచేయాలి.

ప్రైవేట్‌కు లబ్ధి చేకూర్చటానికే



తాండ్ర శ్రీనివాసరావు, విద్యార్థి తండ్రి, వైరా

ఇప్పటికే లాభాలు గడించిన ప్రైవేట్ పాఠశాలలకు ఈ నిర్ణయం వలన మరింత లాభాలార్జించే విధంగా ఉంది. తిరుపతిరావు కమిటీ సిఫార్సులను ప్రభుత్వం తిరస్కరించాలి. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజులు అధికంగా ఉన్నాయి. వాటిని తగ్గించాలని. ఫీజుల పెంపును ఉపసంహరించుకోవాలి.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

వైరా, జనవరి 2: ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.58వేల చెక్కును లబ్ధిదారురాలు వజినేపల్లి లక్ష్మీసాత్విక బంధువులకు మంగళవారం టీఆర్ఎస్ నాయకులు బొర్రా రాజశేకర్, సూతకాని జైపాల్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ముళ్లపాటి సీతరాములు, నాయకులు కొప్పురావూరి వెంకటకృష్ణ, మిట్టపల్లి నాగి, ధార్న రాజశేఖర్, పోలూరి సైదులు, పర్సా రవి, షేక్.రహీం, రేచర్ల సత్యం, మోదుగు లక్ష్మయ్య, మచ్చా రామారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్‌నాయక్‌కు ఏఎస్ఐ గా ఉద్యోగోన్నతి



కారేపల్లి జనవరి 2: పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బాణోత్‌లక్ష్మణ్‌నాయక్‌కు ఏఎస్ఐ గా ఉద్యోగోన్నతి లభించింది. లక్ష్మణ్‌నాయక్ కారేపల్లిలో నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. సీఐ సాంబరాజు, ఎస్ఐ కిరణ్‌కుమార్‌తో పాటు సిబ్బంది అభినందించారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

కారేపల్లి జనవరి2: మండలంల పరిధిలోని బాజుమాల్లాయిగూడెం పంచాయతీపాటిమీదిగుంపులో మంగళవారం అయ్యప్ప స్వామలకు సర్పంచ్ గుగులోత్ సుజాత సతోష బిక్ష ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అంబాలశ్రీనివాస్‌రావు, ఎపీఎం హరినారణలు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎబిఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ప్లాస్టిక్ రహిత కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బాగస్వాములు కావాలన్నారు.శబరిమలై వెళ్ళుతున్న సమయంలో స్వాములు ప్లాస్టిక్ వస్తువులను తమ వెంటతీసుక వెళ్ళద్దాన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన వైస్‌ఎంపీపీ, మాజీ ఎంపీపీ

ఇటివల రోడ్డుప్రమాధంలో తీవ్రంగా గాయపడిన బాజుమల్లాయిగూడెం సర్పంచ్ గుగులోత్ సుజాతను మండల వైస్ ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, మాజీ ఎంపీపీ పగడాల మంజుల, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు, మండల కాంగ్రెస్ నాయకుడు పగడాల మోహన్‌కృష్ణ మంగళవారం పరామర్శించారు.

సంక్షిప్తం

అరుణ్‌సాగర్ ఆశయాలు సాధించాలి: ఎమ్మెల్యే

వైరా, జనవరి 2: ప్రముఖ జర్నలిస్టు తాళ్లూరి అరుణ్‌సాగర్ జయంతి వేడుకలను వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలవెలుగు పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్‌లాల్ కేక్ కట్‌చేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. మాట్లాడుతూ అరుణ్ సాగర్ ఆశలు, ఆశయాలు పత్రికా ప్రతినిధులు ఆచరించాలన్నారు. బాలవెలుగులో అన్నదాన కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినేట్ సెక్రటరీ శ్యాంబాబు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బుచ్చిరామారావు, సెక్రటరీ రాజారావు, జాయింట్ సెక్రటరీ సునీత, సభ్యులు మధు, విశ్వేశ్వరరావు, వెంకటయ్య, డాక్టర్ కృష్ణమూర్తి, కృష్ణార్జున్‌రావు, షేక్.పాషా, ప్రసాద్, వెంకటనర్మద, జగన్నాథరావు, ప్రభాకర్, ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వరరావు, వైస్‌ఎంపీపీ తన్నీరు జ్యోతి, తన్నీరు నాగేశ్వరరావు, పమ్మి తిరుమలరావు, శ్రీధర్ పాల్గొన్నారు.

కాపర్ టీ వాడకం పై శిబిరం

కారేపల్లి జనవరి 2: కాపర్ టీ వాడకంపై అవగాహన కోసం వైద్యురాలు ఎన్.చందన ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు.ఈసందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ కాపర్ టి వల్ల మహిళలకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. కొత్తగా పెళ్లైన మహిళలు సంవత్సరం పాటు పిల్లలు కలుగకుండా ఉండటానికి గర్భాశయంలో కాపర్ టి అమర్చుకోవచ్చున్నారు. ఒక బిడ్డకు జన్మనిచ్చిన మహిళ రెండో బిడ్డకోసం మూడు సంవత్సరాలు ఎడం కోసం కాపర్ టి అమర్చకోచ్చున్నారు. ఈఅవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ హనుమంత్‌రావు, సీహెచ్‌వో భద్రయ్య, సుధారాణి, జమున, కవిత, కృష్ణవేణి, శ్యామలా, రాధ, సూజాత, కమల, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై టీమాస్ అధ్యయన యాత్ర

కొణిజర్ల, జనవరి 2: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని టీమాస్ నిద్ర పోనివ్వదని టీమాస్ రాష్ట్రనాయకులు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మగళవారం టీమాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తీగలబంజర గ్రామంలో గడప గడపకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ తీగలబంజర గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లలు మంజూరు చేపిస్తామనడంతో బాధితులు ఉన్న గుడిసెలను తొలగించి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం టీమాస్ గ్రామ కమిటిని వేశారు. ఈ కార్యక్రమంలో టీమాస్ నాయకులు భూక్య వీరభద్రం, రోషన్‌బేగ్, చింతపల్లి ప్రసాద్, మహబూబ్‌అలీ, నునావత్ మంగ్యా, చాగం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8 సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

'పదివరకు ప్రజలు విరివిగా పాల్గొనాలి'

వైరా, జనవరి 2: తెలంగాణ ప్రజా, సామాజిక సంఘాల ఐక్యవేదిక(టీమాస్) ఆధ్వర్యంలో జనవరి రెండునుంచి పదో తేదీ వరకు వైరా మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజాసమస్యలపై అధ్యయన యాత్ర జరుగుతుందని ప్రజలు విరివినగా పాల్గొని జయప్రదం చేయాలని టీమాస్ జిల్లా నాయకుడు బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం వైరా ఇందిరమ్మకాలనీలో జరిగిన సమస్యల అధ్యయన యాత్రను రాంబాబు ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో వైరా ఎంపీపీ బొంతు సమత, టీమాస్ మండల నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బోడేపూడి వీరభద్రం, కురుకుంట్ల శ్రీనివాసరావు, మల్లెంపాటి ప్రసాద్, గుడిమెట్ల మోహన్‌రావు, గుడిమెట్ల రజిత, మాదినేని రజని, తోట కృష్ణవేణి, వసంత, జుజ్జూనూరి వైకుంఠం, కె.నాగేశ్వరరావు, రమేష్, వెంకటేశ్వర్లు, కె.శాంతి, ముత్తవరపు లింగయ్య పాల్గొన్నారు.

భూసేకరణ ఖర్చు వివరాలివ్వండి

వీడియోకాన్ఫరెన్స్‌లో నీటిపారుదలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్కేజోషి

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 2: నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ కోసం జిల్లాకు విడుదల చేసిన నిధుల ఖర్చు వివరాలతో పాటు చేపట్టిన భూ వివరాలను వెంటనే సమర్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎస్‌కే జోషి జిల్లా కలెక్టర్‌కు సూచించారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.4వేల కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ, అందుకు అయిన ఖర్చు, ఈ ఆర్థిక సంవత్సరంలో 2018మార్చి నాటికి అవసరమైన నిధులు తదితర అంశాలపై మంగళవారం జోషి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాల కోసం చేపట్టిన భూవివరాలను, సమగ్ర సమాచారాన్ని వివరాలను సహాయ పునరావాస కమీషనర్‌కు బుధవారంలోగా అందచేయాలని కలెక్టర్లకు సూచించారు. భూసేకరణకు సంబంధించి గ్రామాల సర్వేనెంబర్ల వారీగా పూర్తిసమాచారాన్ని భద్రపరచాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కలెక్టర్లకు సూచించారు. భూసేకరణ నిధుల కేటాయింపు ఖర్చులకు సంబందించిన వివరాలకై నిర్ధేశించిన 1నుంచి 3వరకు పట్టికల్లో ఆయా అధికారులు పూర్తిసమాచారాన్ని అందచేయాలన్నారు. జిల్లాకు బదిలీ చేసిన నిధులు,జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టుల వివరాలు కలెక్టర్లు సమర్పించాలన్నారు. ప్రాజెక్టుల వారీగా వివరాలను చీఫ్ ఇంజనీర్లు అందజేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. భూసేకరణ కోసం ఇస్తున్న పేపర్ నోటిఫికేషన్, గెజిట్ ప్రచురణ అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ జోషి కలెక్టర్లతో చర్చించారు.

జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్సారెస్పీ, భక్తరామదాసు ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన రూ.123కోట్లకు గాను ఇప్పటి వరకు రూ.110కోట్లు ఖర్చుచేసినట్లు వివరించారు. ఎస్సారెస్పీకి సంబంధించి 910 ఎకరాలు, భక్తరామదాసు ప్రాజెక్టుకు 123 ఎకరాల భూసేకరణ చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. ఇంకా 16ఎకరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. దీనితో పాటు జిల్లాలో మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి జాలిమూడి బుగ్గవాగు, ఎన్టీఆర్ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణపై కలెక్టర్ వివరించారు. జాలిమూడి, ఎన్టీఆర్ కెనాల్‌కు భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సమీక్షలో ఎస్సారెస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డీఈ శ్రీనివాసులు, భక్తరామదాసు ప్రాజెక్టు డీఈ రామకృష్ణ, డీఈ రాందాస్, భూసేకరణ విభాగం డీటీ మీనన్ పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

'ఎన్ఎంసీ' తో వైద్యవ్యవస్థకు తీవ్రనష్టం

- **బిల్లును వ్యతిరేకిస్తూ ప్రైవేటు వైద్యుల ధర్నా**
- **ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్**
- **జిల్లాలో నిలిచిపోయిన ప్రైవేటు వైద్యసేవలు**

ఖమ్మంటౌన్, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ) స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) ఏర్పాటు చేయటాన్ని నిరసిస్తూ ఐఎంఏ పిలుపుమేరకు ప్రయివేట్ వైద్యులు జిల్లాలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా వైద్యసేవలు నిలిపివేశారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఓపీ సేవలు బంద్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్ ఎదురుగా ధర్నా చౌక్‌లో 12గంటల పాటు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, ఐఎంఏ ఖమ్మం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీకళ, డాక్టర్ రేహనాబేగం మాట్లాడుతూ ఎన్ఎంసీ విధానం వల్ల విదేశీ వైద్యులు దేశంలో ప్రాక్టీస్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మెడికల్ కళాశాలల్లో నాణ్యత ప్రమాణాలపై పర్యవేక్షణ ఉండదని పేర్కొన్నారు. సుమారు 60శాతం సీట్లు మెనేజ్‌మెంట్‌కు కేటాయించటం వల్ల ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూళ్ల చేస్తారని, దీని వల్ల సామాన్యులకు వైద్య విద్య దూరమవుతుందని ఐఎంఏ నేతలు పేర్కొన్నారు.

మెడికల్ కళాశాలల్లో నాణ్యతప్రమాణాలు పాటించకుంటే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకునేదని, ప్రస్తుతం ప్రవేశపెట్టే 'ఎన్ఎంసీ' వల్ల కేవలం అపరాధరుసుం మాత్రమే వసూలుచేసే అధికారం ఉంటుందన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్‌లో నాన్ మెడికల్ వారు ఎక్కువ ఉండటం వల్ల అవినీతి జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఈ బిల్లు వల్ల ప్రయివేట్ వైద్యశాలల్లో ఫీజులు విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు. పార్లమెంట్ కమిటికి పంపిన ఈ బిల్లుపై సరైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శైలజ, కిషోర్‌బాబు, సతిష్‌బాబు, జీ వెంకటేశ్వర్లు, కే నారాయణ, రవీంద్రనాథ్, జీ మురళీ తదితరులు పాల్గొన్నారు.


ధర్నాచౌక్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు

రేషన్‌దుకాణాల్లో బయోమెట్రిక్

- ఈ-పోస్‌ను ప్రారంభించిన జేసీ వినయ్‌కృష్ణారెడ్డి
- వాస్తవ వినియోగదారులకే రేషన్ అందించాలని ఆదేశం

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 2: చౌకదుకాణాల్లో బయోమెట్రిక్ విధానం అమలును మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని 58వ చౌకదుకాణంలో ఈ-పోస్ మిషన్లను జిల్లా సంయుక్త కలెక్టర్ టి వినయ్‌కృష్ణారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడూ ఇకపై విధిగా బయోమెట్రిక్ విధానం ద్వారానే రేషన్ సరుకులు తీసుకోల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే బియ్యాన్ని రూ.28లతో కొనుగోలు చేసి ఒక్క రూపాయికే అందిస్తోందన్నారు. దురదృష్టవశాత్తు ఇటీవల రేషన్ బియ్యం అక్రమ మార్గాన తరలిపోతుండడంతో వాటిని కట్టడి చేసేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ-పోస్ మిషన్ల ద్వారా వాస్తవ వినియోగదారునికే సరుకులు అందే అవకాశం ఉందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులకు జేసీ సూచించారు. రేషన్ డీలర్లు కూడా బయోమెట్రిక్ విధానంపై పూర్తి అవగాహన పెంపొందించుకుని రేషన్ వృధాను అరికట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జేసీ వినయ్‌కృష్ణారెడ్డి ఈ-పోస్ మిషన్ల పనితీరు, ఆన్‌లైన్ విధానం, మ్యాపింగ్ తదితర అంశాలపై ఈ-పోస్ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. నగరంలో మంగళవారం పది దుకాణాల్లో ఈ-పోస్ ప్రారంభించినట్లు డీఎస్వో సంధ్యారాణి తెలిపారు. జిల్లాకు ఈ-పోస్ ఇంజనీర్లు ఐదుగురే ఉన్నారని, డీలర్‌కు దగ్గర ఉండి ప్రారంభించాల్సి ఉన్న నేపథ్యంలో వారంరోజుల్లో పూర్తిస్థాయిలో ఈ-పోస్ మిషన్లను అమలులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దారు శ్రీలత, డీటీలు విజయ్‌బాబు, రంజిత్, ఆర్ఐలు పాల్గొన్నారు.


రేషన్‌దుకాణంలో ఈపాస్ మిషన్ల పనితీరును పరిశీలిస్తున్న జేసీ

అన్నింటికీ నో..!


ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం

- 400 భవన నిర్మాణాలకు అనుమతి నిరాకరణ
- మ్యుటేషన్ దరఖాస్తులూ తిరస్కరణ
- జనన, మరణ ధ్రువీకరణాల పరిస్థితీ అంతే...
- ఖమ్మం కార్పొరేషన్ పనితీరుపై సర్వత్రా చర్చ

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 2: ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్‌కు చెందిన ఒక వ్యక్తి 200 చ.గజాల స్థలంలో ఇంటి నిర్మాణం కోసం కార్పొరేషన్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. అధికారులు అడిగిన డాక్యుమెంట్లు, తహసీల్దార్ ఇచ్చిన ఎన్‌వోసీ సైతం జతపరిచాడు. అయితే అతడి దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు అధికారులు చెప్పడంతో కంగుతిన్నాడు. బల్లేపల్లి, ఖానాపురానికి చెందిన వారి పరిస్థితి కూడా ఇంతే.. 200గజాలలోపు స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు దరఖాస్తు చేస్తే నెలల తరబడి పెండింగ్‌లో ఉంచి చివరకు తిరస్కరించారు. కార్పొరేషన్‌కు చెందిన ఒక కాంట్రాక్టు ఉద్యోగి జననధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తుచేసి నెలలు గడుస్తున్నా ఇంతవరకు అతీగతీ లేదు. ఆర్‌డీవో నిరభ్యంతర పత్రం ఇచ్చినా పట్టించుకోవడం లేదని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్‌కు చెందిన ఉద్యోగే తమ పిల్లల జనన ధ్రువీకరణ పత్రం తిరస్కరణకు గురికావడంతో కంగుతిన్నాడు. అలాగే ఇంటివద్ద మృతిచెందిన ఒకవ్యక్తికి మరణధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా తిరస్కరించారు.

అంతా పరేషాన్..

ఖమ్మం కార్పొరేషన్‌కు ఐఏఎస్ అధికారి కమిషనర్‌గా వస్తే పాలన వేగవంతం అవుతుందని పనులు చకచకా జరుగుతాయని ప్రజలు సంబరపడ్డారు. కానీ వాస్తవపరిస్థితి దీనికి విరుద్ధంగా ఉందని విమర్శలున్నాయి. దేనికిదరఖాస్తు చేసినా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచి, చివరికి అనుమతి నిరాకరిస్తుండడంతో (రిజెక్ట్) ప్రజలుఆందోళన చెందుతున్నారు. భవన నిర్మాణ అనుమతులు, మ్యుటేషన్లు, జనన, మరణధ్రువపత్రాలు, ఇలా దేనికి దరఖాస్తు చేసినా 'నో' అనే జవాబు వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

400భవన నిర్మాణాలకు అనుమతి నిరాకరణ

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 400భవన నిర్మాణాలకు అనుమతి నిరాకరించడంతో వారంతా లబోదిబోమంటున్నారు. ఒక్కో నిర్మాణానికి రూ.2,500 రుసుం చెల్లించి ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. డాక్యుమెంట్లతోపాటు తహసీల్దార్ ఇచ్చిన ఎన్‌వోసీ జతపరిచి మరీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఇంటి నిర్మాణానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే టౌన్‌ప్లానింగ్ అధికారులు పరిశీలించి ఏవైనా డాక్యుమెంట్లు లేకుంటే దరఖాస్తుదారుడికి తెలియజేస్తారు. కాగా అన్ని డాక్యుమెంట్లు ఇచ్చినా అనుమతి నిరాకరిస్తున్నారని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

500 మ్యుటేషన్లకు కూడా...

ఇక పేరు మార్పుకోసం(మ్యుటేషన్) చేసినదరఖాస్తులూ తిరస్కరణకు గురవుతుండడంతో దరఖాస్తుదారులు లబోదిబోమంటున్నారు. స్థలంకానీ, భవనంకానీ కొనుగోలు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకునే సమయంలోనే మ్యుటేషన్ కింద రూ.మూడువేలు వసూలుచేస్తారు. ఆ సొమ్ము కార్పొరేషన్ కమిషనర్ ఖాతాలోకి వెళ్తుంది. రిజిస్ట్రేషన్ అనంతరం రాష్ట్ర మునిసిపల్ డైరెక్టర్ కమిషనర్ (సీపీఎంఏ)యాప్‌లో డౌన్‌లోడ్ చేయాలి. మునిసిపల్ అధికారులు దానిని ప్రింట్ తీసుకుని విచారణ చేస్తారు. అయితే కార్పొరేషన్‌లో అధికారులు విచారణచేసి సమర్పించిన తరువాత వాటిని తిరస్కరించినట్టు తెలుస్తోంది. దీంతో మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

అమ్మో.. జనన, మరణ ధృవీకరణ పత్రాలు

ఇక జనన, మరణధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేయాలంటే వణుకు పుట్టే పరిస్థితి ఏర్పడిందని నగరవాసులు ఆరోపిస్తున్నారు. 2017లో జన్మించిన వారికి వెంటనే జనన, ధ్రువీకరణ పత్రాలు వస్తుండగా అంతకుముందు జన్మించిన వారు దరఖాస్తు చేస్తే వాటిని తిరస్కరిస్తున్నారు. ఆర్డీవో వద్ద నుంచి నిరభ్యంతర పత్రం వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇక మరణ ధ్రువీకరణపత్రాలు తీసుకోవాలంటే 'నరకం' కనిపిస్తోందని పలువురు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. అన్ని విచారణలు పూర్తయినా నెలల తరబడి పెండింగ్‌తో ఆవేదన చెందుతున్నారు.

సాఫ్ట్‌వేర్ సమస్య వల్లేనట..


సాఫ్ట్‌వేర్ సమస్య వల్లే దరఖాస్తులతో ఇచ్చిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ కావడం లేదని, అందుకే తిరస్కరణకు గురవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అయితే దరఖాస్తు చేసినప్పుడే అభ్యంతరాలు చెప్పాల్సిందిపోయి నెలల తరబడి పెండింగ్‌లో ఉంచి, చివరికి ఎందుకు తిరస్కరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మహబూబాబాద్ ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా లోకేష్‌కుమార్

- **బాధ్యతలను అప్పగించిన ప్రభుత్వం**

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 2: జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌కు మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మంగళవారం రాత్రి ఐఏఎస్‌ల బదిలీల్లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతిమీనాను ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి డైరెక్టర్‌గా బదిలీచేయడంతో ఆ స్థానంలో కలెక్టర్‌గా ఖమ్మం కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.


కలెక్టర్ లోకేష్‌కుమార్



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వర్తిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్‌అథ్‌మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



ముక్కోటికి ఆర్టీసీ ఆదాయం రూ.11.91లక్షలు

ఖమ్మం సాంస్కృతికం/ భద్రాచలంటౌన్, జనవరి2: ముక్కోటి ఏకాదశి సందర్భంగా గత నెల 28, 29 తేదీల్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్ని భద్రాచలానికి నడిపింది. మొత్తం ఖమ్మం రీజియన్ వ్యాప్తంగా రూ.11లక్షల91వేల ఆదాయం ఆర్టీసీకి వచ్చిందని ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ జగన్ తెలిపారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ముక్కోటి సందర్భంగా మొత్తం 82 ప్రత్యేక బస్సుల్ని నడిపినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి 30 ప్రత్యేక బస్సుల్ని నడపగా రూ.4లక్షల 30వేల ఆదాయం వచ్చిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెంజిల్లా నుంచి 52బస్సులు నడపగా రూ.7.61లక్షల ఆదాయం వచ్చిందని వివరించారు. గతేడాది కంటే రూ.7లక్షలు అదనంగా ఆదాయం వచ్చినట్లు డీవీఎం జగన్ వెల్లడించారు.



మాట్లాడుతున్న డీవీఎం జగన్

భద్రాద్రి రామయ్యకు రాపత్తు సేవ

గోవింద మండపంలో కన్నులపండువగా వేడుక

భద్రాచలం, జనవరి 2: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాపత్తు సేవల్లో భాగంగా మంగళవారం తాతగుడిలోని గోవింద మండపంలో రాపత్తు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత శ్రీ సీతారామచంద్రస్వామి వారిని రామాలయంలో అందంగా అలంకరించి భాజభజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారిని తిరువీధి సేవ నిర్వహిస్తూ మండపంకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం గోదావరి ఒడ్డున ఉన్న పునర్వసు మండపంలో స్వామి వారికి రాపత్తుసేవ నిర్వహించనున్నారు.



రాపత్తు సేవ నిర్వహిస్తున్న దృశ్యం

నేడు భద్రాద్రి ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర కాయకల్ప బృందం రాక

భద్రాచలం, జనవరి 2: భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు రాష్ట్ర కాయకల్ప అధికారుల బృందం బుధవారం రానుంది. డాక్టర్ అశోక్‌కుమార్ నేతృత్వంలో నలుగురు అధికారుల బృందం ఏరియా వైద్యశాలను తనిఖీచేయనున్నారు. గత ఏడాది జాతీయస్థాయిలో ఉత్తమ ఏరియా వైద్యశాలగా అవార్డుపొందిన నేపథ్యంలో భద్రాచలం వైద్యశాల మరోసారి జాతీయ స్థాయిలో అవార్డును సాధించాలనే సంకల్పంతో అధికారులు ఉన్నారు. ఇందుకోసం గత ఆరు నెలలుగా వైద్యశాలలో ఎన్నో మార్పులు, చేర్పులుచేస్తూ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి కాయకల్ప అధికారుల బృందం పరిశీలించి నివేదిక అందజేస్తే, జాతీయస్థాయి అధికారుల బృందం తనిచేయనుంది.



ఖమ్మం

అనాథలను ఆదుకోవాలి: డీఎఫ్‌వో



ఖమ్మం సాంస్కృతికం, జనవరి2: అనాథపిల్లలను ఆదుకోవాలని డీఎఫ్‌వో సునీల్ హీరామత్ అన్నారు. మంగళవారం నగరంలోని అమ్మ అనాథాశ్రమంలో పిల్లలకు బుక్స్, బిస్కెట్స్, పూల మొక్కల్ని అందించారు. ఈ కార్యక్రమంలో సునీల్ హీరామత్ సతీమణి సంయుక్త, అటవీ అధికారి ప్రసాద్, ఆశ్రమం నిర్వాహకురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసునమోదు

ఖమ్మం క్రైం, జనవరి2: వివాహితను ప్రేమ పేరుతో వేధిస్తున్న వ్యక్తిపై టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసునమోదైంది. నగరంలోని సరిత క్లినిక్ సెంటర్‌కు చెందిన వివాహితను కవిరాజ్ నగర్ ఏరియాకు చెందిన కారు డ్రైవర్ నాగరాజు కొంత కాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఆమె సెల్ ఫోన్‌కు ఫోన్లు చేయడంతో పాటు అసభ్య సందేశాలు పంపుతున్నాడు. అలాగే ఆమె ఫొటోలను సామాజిక మీడియాలో పోస్టు చేస్తుండటంతో బాధితురాలు షీటీంను ఆశ్రయించింది. ఈ మేరకు నిఘా ఏర్పాటు చేసిన షీటీం సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. షీటీం ఇన్‌చార్జ్ సీఐ అంజలి కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం నిందితుడిని టుటౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై దాడి..

ఖమ్మం క్రైం, జనవరి 2: పాత కక్షల నేపథ్యంలో ఒక యువకుడిపై పది మంది దాడి చేశారు. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. తేలుకుట్ల ఉదయ్‌కుమార్ సోమవారం రాత్రి బస్సులో హైదరాబాద్ వెళ్తుండగా జూబ్లిక్లబ్ వద్ద పది మంది ఆ బస్సును ఆపి ఉదయ్ కుమార్‌ను కిందకు దించి దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేటినుంచి ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపికలు

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 2: ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందేందుకు గతంలో దరఖాస్తు చేసిన వారిలో లబ్ధిదారులను బుధవారం నుంచి లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనున్నామని కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా మంగళవారం తెలిపారు. 2017-18లో 134 యూనిట్లు మంజూరయ్యాయని, వాటికి దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే హాజరుకావాలని, బుధవారం నుంచి ఆయా డివిజన్లలో లాటరీ ద్వారా ఎంపికచేస్తామని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం వికలాంగుల కోసం కేటాయించిన నాలుగు యూనిట్లకు లబ్ధిదారులను ఎంపికచేసేందుకు మునిసిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 : 30గంటలకు డ్రా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నగరంలో సినిమాలు

ఆదిత్య	ఒక్కక్షణం
తిరుమల	టైగర్‌జిందాహై
వినోద	ఎంసీఏ
శ్రీనివాస	హలో
నర్తకి	ఖాకీ
సుందర్	ప్రాజెక్టు జెడ్
కిన్నెరసాని	2 కంట్రీస్

పనితీరు మార్చుకోకుంటే చర్యలు

మేయర్ పాపాలాల్ ● 40, 41 డివిజన్లలో పర్యటన ● పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి

ఖమ్మం కార్పొరేషన్, జనవరి2: పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని మేయర్ పాపాలాల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నగరంలోని 40, 41 డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ సరిగాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ జవాన్‌కు మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైయిన్లలో చెత్తనిండి ఉండడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. 40డివిజన్ శివాలయం రోడ్డులో అసంపూర్తిగా ఉన్న డ్రైయినేజీని వెంటనే పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మున్నేరుదగ్గర శ్మశానవాటికలో చెత్తవేయకుండా బ్రిడ్జికి ఇరువైపులా గేట్లు నిర్మిస్తామని తెలిపారు. ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్డులో పైపులైన్ లీకేజీ వల్ల ధ్వంసమైన రహదారిని పరిశీలించారు. త్వరలో మిషన్‌భగీరథ కింద పైపులైన్ నిర్మిస్తామని, అనంతరం రహదారి నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పాలడుగు పాపారావు, నీలం జయమ్మ, కొప్పెర సరిత, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకాష్‌నగర్ రహదారిని పరిశీలిస్తున్న మేయర్ పాపాలాల్

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల



విజయ్‌కుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: నగరంలోని ఎస్సార్అండ్‌బీజీ ఎన్నార్ ప్రభుత్వ డిగ్రీకళాశాల (స్వయంప్రతిపత్తి) డిగ్రీ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీరభద్రయ్య మంగళవారం విడుదల చేశారు. బీఎస్సీ (మ్యాథ్స్), ఐదో సెమిస్టర్‌లో జి. విజయ్‌కుమార్ 95 శాతం మార్కులు సాధించగా మూడో సెమిస్టర్‌లో నవీన్ 8.75 ఎస్‌జీపీఏ, మొదటి సెమిస్టర్‌లో ఎం. దేవమాత 8.83 ఎస్‌జీపీఏ సాధించారు. బీఏ ఐదో సెమిస్టర్‌లో వి. చంద్రకాంత్ 87 శాతం, బీకాంలో ఆర్. అనిల్ 83 శాతం, బీఎస్సీ బోటనీలో కే. భవిత 83 శాతం ఫలితాలు సాధించారన్నారు. ఫలితాలను నోటీసు బోర్డులో ఉంచినట్లు పేర్కొన్నారు.

'బహుజనుల సమస్యలపై నిరంతర పోరాటం'

ఖమ్మం బైపాస్‌రోడ్డు, జనవరి2: జిల్లాలోని దళిత బహుజనుల భూములు, దళిత బహుజనులు ఎదుర్కొనే సమస్యలపై దళిత బహుజన శ్రామిక యూనియన్ నిరంతర పోరాటాలు చేస్తోందని ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ చాట్ల సత్యనారాయణ అన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం డీబీఎస్‌యూ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న నగరంలో జరిగే సంఘ సమావేశంలో జిల్లాలోని సంఘ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, నాగేశ్వరరావు, రాజారత్నం, ప్రవీణ్ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సీఎంకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఖమ్మం టౌన్, జనవరి 2: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మంగళవారం సీఎం కేసీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరుచేసిన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందజేసిన షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కుల వివరాలు సీఎంకు తెలిపారు.



పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే

టీడీపీ 23వ డివిజన్ అధ్యక్షుడిగా మోతుకూరి

ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి2: టీడీపీ 23, 24 డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులను మంగళవారం నియమించారు. పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వాసుదేవరావు, ఎలినేని వెంకటరమణ, కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డివిజన్లకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 23వ డివిజన్ అధ్యక్షులుగా మోతుకూరి శ్రీనివాసరావు, కొమ్మినేని వాసుదేవరావు (గౌరవ అధ్యక్షునిగా), కార్యదర్శిగా దొంతినర్స శ్రీను నియమితులయ్యారు. 24వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా కర్నాటి సీతారాములు, ఎలినేని వెంకటరమణ, ఎం.చంద్రం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు, రాయపూడి జైకర్, గొడ్డేటి మాధవరావు, జాన్‌బీ, సంపత్ పాల్గొన్నారు.



శ్రీనివాసరావుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

'త్రివేణి'లో గణిత ప్రేరణ తరగతులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి2: నగరంలోని త్రివేణి పాఠశాలలో మంగళవారం గణిత ప్రేరణ తరగతుల్ని నిర్వహించినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ వీరేంద్రచౌదరి తెలిపారు. ప్రముఖ సైకాలజిస్ట్, గిన్నీస్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ బి. సాయికిరణ్ పాల్గొని గణితంలోని విజయ రహస్యాలను తెలిపారు. కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల అధినేత వై. వెంకటేశ్వరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి నగరంలోని ముగ్గుల పోటీలు

ఖమ్మం మయూరి సెంటర్, జనవరి2: సంక్రాంతి పండుగ సందర్భంగా నేటి నుంచి ఈనెల 11వరకు నగరంలో అన్ని డివిజన్లలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు టీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు కమర్తపు మురళి తెలిపారు. మంగళవారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతీరోజు ఐదు డివిజన్లలో పోటీలు నిర్వహిస్తామని, గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే అజయ్‌కుమార్, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బహుమతులు అందిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బి. విజయ్, మనోహర్, శ్వేత, ఇందిర, వినయ్, పద్మ, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగిని శారద హఠాన్మరణం

మమత కళాశాలకు మృతదేహం అప్పగింత ● పలువురి నివాళి



ఎంవీ శారద(ఫైల్)

ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి2: ఆర్‌డబ్ల్యూఎస్ మధిరలో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శారద(48) సోమవారం సాయంత్రం హఠాన్మరణం పొందారు. ఆమె కొద్దికాలంగా శ్వాసకోస సంబంధించిన వ్యాధితో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం తన ఇంట్లో మృతి చెందారు. ఆమె భర్త ఎంవీ తిరుమలాచార్యులు బీఎస్‌ఎన్‌ఎల్‌లో పనిచేస్తున్నారు. బీఎస్‌ఎన్‌ఎల్ ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పనిచేస్తున్నారు. శారదకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆమె మరణ వార్త విన్న ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగులు శారద భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బీఎస్‌ఎన్‌ఎల్ ఈయూ సర్కిల్ కార్యదర్శి జె.సంపత్‌రావు, జిల్లా నాయకులు జి సాంబశివరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం కిరణ్‌కుమార్, టి శంకర్‌రావు, సురేంద్రరెడ్డి, శ్రీనివాసాచారి, ఎం శ్రీను, దేశిరెడ్డి కోటిరెడ్డి, వివి, చాగంటి నాగమల్లు, ఉపేందర్, తో పాటు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు శారద మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆమె కోరిక మేరకు మరణానంతరం ఆమె భౌతిక ఖాయాన్ని మమత వైద్యకళాశాలకు దానం చేశారు.

365 రోజులు, 24 గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో... ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

CH.Ramesh (SR)	K.Sudhkar (SR)	CH.Shaker Rao (SR)	M.Shivakrishna (SR)	T.Ramesh Babu (A.C.O)	M.V. Suryanarayana
Gandhichowk, Saradhi Nagar, Nelakondapally	Balapalli, Khanapuram, Tirumalayapalem, Kusumanchi	Rotary Nagar, Gattaya Center, Chintakani, Bonakal	Srinivasa Nagar, Chirchi Compound, Raghunathapalem, Konijarla	Khammam	Circulation Manager, Khammam
9985444946	9985440745	9985456017	9985414392	9985411340	9985411350

వెలుగుమట్ల ఫారెస్టును సందర్శించిన కమిషనర్

ఖమ్మంకమాన్‌బజార్, జనవరి2: నగరశివారులోని వెలుగుమట్లఫారెస్టును డీఎఫ్‌వో సునీల్ ఎస్ హీరామత్‌తో కలిసి కార్పొరేషన్ కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా మంగళవారం సందర్శించారు. సైక్లింగ్‌లో భాగంగా వెలుగుమట్ల ప్రాంతానికి చేరుకుని అక్కడ పనులు పరిశీలించారు. ప్రజలకు అవసరమైన ఏర్పాట్లుపై చర్చించారు.



సాదాసీదాగా స్టాండింగ్ కమిటీ సమావేశం

- అభివృద్ధి పనులపై తీర్మానాలు నిల్
- కమిటీ సభ్యుల తీవ్ర అసంతృప్తి

ఖమ్మం కార్పొరేషన్, జనవరి2: నగరపాలక సంస్థలో నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశం సాదాసీదాగా జరిగింది. అభివృద్ధి పనులపై కీలక తీర్మానాలు చేయాల్సిన ఈ సమావేశాన్ని ఆన్‌లైన్ సేవలు, పశువుల యజమానులపై చర్యలు తదితర నామమాత్రపు తీర్మానాలతో ముగించారు. కాగా రూ.కోట్లతో నిర్మించినా నిరుపయోగంగా మారిన సారథినగర్ రైల్వే అండర్‌బ్రిడ్జి సమస్యపై చర్చించకుండా వాయిదా వేశారు. మంగళవారం సాయంత్రం మేయర్ ఛాంబర్‌లో స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ డాక్టర్ పాపాలాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ పాపాలాల్, కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా మాట్లాడుతూ కార్పొరేషన్‌లో అన్ని సేవలు ఆన్‌లైన్ చేయాలని పేర్కొన్నారు. అన్ని విభాగాలను సర్వర్‌కు అనుసందానం చేయటం ద్వారా వరంగల్ కార్పొరేషన్ తరహాలో ప్రజలకు ఆన్‌లైన్‌లో సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం నగరంలోని రహదారులపై పశువుల సంచారన్ని కట్టడి చేసేందుకు యజమానులకు జరిమానా వేయాలని తీర్మానించారు. ఆ పశువులను బంధించి గోశాలకు తరలించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్, కమిషనర్

కీలక సమస్యలు వాయిదా

స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు కీలక సమస్యలను వాయిదా వేశారు. సారథినగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యగా మారిన రహదారి నిర్మాణం కోసం 900 గజాల స్థలాన్ని సేకరించి భూ సేకరణకు అయ్యే ఖర్చును మున్సిపల్ సాధారణ నిధుల నుంచి చెల్లించే తీర్మానాన్ని వాయిదా వేశారు. అలాగే ఖమ్మం నుంచి పాపటపల్లి మీదుగా కామంచికల్ రహదారి నిర్మాణానికి 27 కుంటల స్థలానికి పరిహారం చెల్లించే తీర్మానాన్ని వాయిదా వేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, సభ్యులు ధరావత్ రామ్మూర్తినాయక్, పగడాల నాగరాజు, షౌకత్‌అలీ, పునుకొల్లు నీరజ, కనకం లక్ష్మి, ఏసీపీలు రాంచందర్, కృష్ణఫర్‌రాజు పాల్గొన్నారు.

కమిటీ సభ్యుల తీవ్ర అసంతృప్తి

స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహణకు 15 రోజుల ముందే స్టాండింగ్ కమిటీ సభ్యులు సమస్యలపై అజెండా తయారు చేసి మేయర్‌కు అందజేశారు. తీరా సమావేశ సమయంలో అజెండాలో అంశాలు మార్పులు చేయటంతో కమిటీ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ పనులు, అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు తదితర ఆంశాలపై తీర్మానాలు చేయాలని అధికారులతో వాదించారు. అయినప్పటికీ స్టాండింగ్ కమిటీ సభ్యుల సూచనలను పక్కకు పెట్టి తూ తూ మంత్రపు తీర్మానాలు చేశారు.

సంక్షిప్తం

క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో వాసంతి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి2: తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ మినిస్టీరియల్ రాష్ట్ర ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి ఆవిష్కరించారు. జిల్లా యూనిట్ నూతన విద్యాసంవత్సర క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు జీఎస్ ప్రసాద్, యాకుబ్, సాజిద్, ఏడీ మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎస్ఐకి అభినందన వీడ్కోలు

ఖమ్మం క్రైం, జనవరి2: ఉద్యోగోన్నతిపై వెళ్తున్న ఏఎస్ఐ శౌరిని తోటి సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శౌరికి ఇటీవల ఏఎస్ఐ ప్రమోషన్ లభించింది. మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఆయనను ఏసీపీ రామానుజం అభినందించారు.

ఎస్ఐవో నూతన కమిటీ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐవో) నూతన కమిటీని నగరంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వసీం, పట్టణ అధ్యక్షుడిగా నిజాముద్దీన్‌ను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలీం అహ్మద్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా నిస్సార్ అహ్మద్ ఖాన్, క్యాంపస్ కార్యదర్శిగా అక్బర్ ఆలీ, కోశాధికారిగా అమ్మాన్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు.

'మామిళ్లగూడెం ఆర్‌యూబీపై పాలకుల నిర్లక్ష్యం'

ఖమ్మం అర్బన్, జనవరి2: నగరంలోని మామిళ్లగూడెం - సారథినగర్ మధ్య రైల్వే అండర్ బ్రిడ్జి విషయంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఎం టుటౌన్ కార్యదర్శి వై. విక్రమ్ ఆరోపించారు. ఆర్‌యూబీ పనులు పూర్తి చేసి వెంటనే ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ప్రతినిధి బృందం మంగళవారం ఆర్‌యూబీ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడారు. ఆర్‌యూబీ అప్రోచ్ రోడ్ సమస్యను పరిష్కరించి రోడ్డు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేవరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుర్రి వెంకట్ కుమార్, తాళ్లూరి రాము, కుక్కల గురుమూర్తి, డి. వీరబాబు, గంట భీమయ్య పాల్గొన్నారు.



ఆర్‌యూబీని పరిశీలిస్తున్న సీపీఎం నేతలు

'రజక కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలి'



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఖమ్మం మయూరి సెంటర్, జనవరి 2: దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా ఉన్న రజక కులస్థులను తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కో కన్వీనర్ సట్టు వెంకటేశ్వర్లు, జిల్లా కన్వీనర్ దుంపటి నగేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటికే తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి మహాపాదయాత్ర చేపట్టిందని, ఈ నెల 7న హైదరాబాద్‌లో పాదయాత్ర ముగింపు బహిరంగసభ జరుగనుందని, ఈ సభకు రజకులు అధికసంఖ్యలో హాజరుకావాలన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో జరిగే ఈ బహిరంగసభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ మంత్రులు హాజరవుతారని, అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు రేగండ్ల కొండలు, మిట్టపల్లి గణేష్, కొత్తకొండ్ల కొండలు, మిట్టపల్లి శంకర్ పాల్గొన్నారు.

పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన సీపీ

ఖమ్మం క్రైం, జనవరి2: జిల్లా పోలీస్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మంగళవారం ఆవిష్కరించారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ పోలీస్ అసోసియేషన్ తన దృష్టికితీసుకు వచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్, ఏసోబు, యం వెంకటేశ్వర్లు, జానిమియా, షౌకత్ అలీ, పిచ్చయ్య చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీపీ

ఏటా ఫీజు పెంపు సరికాదు..

- 'ప్రైవేట్'కు వత్తాసు పలుకుతున్న సర్కార్
- తల్లిదండ్రుల ఆగ్రహం

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల్ని తగ్గించాలని కోరుతుంటే ప్రభుత్వం మాత్రం ఏడాదికి పదిశాతం పెంచుకోవచ్చని అనుమతి ఇవ్వడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీ తల్లిదండ్రుల బాధను పట్టించుకోకుండా నివేదిక ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాగళం

భారం మోపుతున్నారు..



ప్రభుత్వ నిర్ణయాల వల్ల తీవ్ర భారం పడుతోంది. ఫీజుల్ని పెంచుకోవచ్చని కమిటీలు నివేదికలు ఇవ్వడం సరికాదు. తల్లిదండ్రుల బాధల్ని పట్టించుకోవడం లేదు. ఫీజుల పెంపు వల్ల ఎంత భారం అవుతుందో అధికారులకు ఏం తెలుసు. వారికి తెలిస్తే అలా పెంచరు.

- కిషోర్‌కుమార్, విద్యార్థి తండ్రి

తల్లిదండ్రుల అభిప్రాయాలు తీసుకున్నారా?



ఫీజుల పెంపుపై బహిరంగంగా తల్లిదండ్రులు అభిప్రాయాల్ని ఎక్కడైనా సేకరించారా? ఫీజుల్ని చెల్లిస్తే భారం ఏమిటో తెలుస్తుంది. అయినా ఫీజుల్ని పెంచవద్దనే గోస వినపడటం లేదా ?. తక్షణం తల్లిదండ్రుల అభిప్రాయం తీసుకోవాలి.

- మాధవి

అంతా ప్రైవేటుకు అనుకూలం



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల పెంపునకు నివేదికలు ఇవ్వడం అన్నది ప్రైవేటుకు అనుకూలంగా ఉంది. సామాన్య, మధ్యతరగతి వర్గాల వారి పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చదివే ఆలోచన లేకుండా చేసేదిగా ఉంది. డబ్బు ఉంటేనే ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాలని చెప్పినట్టు ఉంది. దీనిని వ్యతిరేకిస్తున్నాను.

- నాగేశ్వరరావు

నిర్ణయం సరికాదు



ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదు. ఫీజుల్ని పెంచుకోవచ్చని పేర్కొనడం ఇదే ప్రథమం. ఎప్పుడు ఇలాంటివి ప్రభుత్వాలు చెప్పలేదు. ఏ కమిటీ ఇలా నివేదికను కూడా ఇవ్వలేదు. దీనిని ఉపసంహరించుకోవాలి.

- వై. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు

కొత్తగూడెం కాంగ్రెస్

మైనార్టీ కమిటీ రద్దు

ఖమ్మం అర్బన్, జనవరి2: కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ మైనార్టీ కమిటీని రద్దు చేసినట్లు ఆ పార్టీ ఉమ్మడి జిల్లాల మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం కమిటీ నేతలు డీసీసీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయక పోతుండడంతో పీసీసీ ఉత్తర్వుల మేరకు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ అనుబంధ కమిటీలు ఎప్పటికప్పుడు డీసీసీ, పీసీసీ ఆదేశాలను పాటించాలన్నారు.

365 రోజులు, 24 గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో... ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనలు కోరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
M. RAMESH Dy Manager (ADVT), Kmm 99854 01672
T.Ramesh Babu 99854 11337
P.Achyuta Rao 99854 06151

ఖమ్మం



నగరంలో స్వస్థత మహాసభలు ప్రారంభం

ఖమ్మంసాంస్కృతికం, జనవరి 2: నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో మంగళవారం రాత్రి గెత్సెమనే మినిస్ట్రీస్‌వారి ఆధ్వర్యంలో దహించు అగ్నిస్వస్థత వాగ్ధాన మహాసభలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా డాక్టర్ జయశ్రీధర్, ధామస్ పాల్గొని ప్రసంగించారు. క్రీస్తు బోధనలను ఈసందర్భంగా వివరించారు.

‘సీపీఐ బలోపేతమే లక్ష్యం’

ఖమ్మం అర్బన్, జనవరి2: క్షేత్రస్థాయిలో సీపీఐ బలోపేతమే లక్ష్యంగా ప్రజాపోరాటాలు నిర్మిస్తామని సీపీఐ నగర సమితి కార్యదర్శి ఎస్‌కే జానిమియా అన్నారు. మంగళవారం నగరంలోని 42వ డివిజన్‌లో నిర్వహించిన డివిజన్ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల మౌలిక సదుపాయాల కల్పన విషయంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి మాటలతో కాలయాపన చేస్తుండటం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. డివిజన్ మహాసభ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నాలుగు లక్షల పశువులకు టీకాలు

- గొర్రెల లబ్ధిదారుల నుంచి హామీ పత్రాలు
- జేడీఏహెచ్ నరసింహులు

కామేపల్లి, జనవరి2: జిల్లాలో నాలుగు లక్షల పశువులకు గాలికుంటు నివారణ టీకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహులు తెలిపారు. కామేపల్లి, ముచ్చర్ల గ్రామాల్లోని పశువైద్యశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. గ్రామంలో పశువులకు అందుతున్న సేవలను, రైతుల వివరాలను, రికార్డులో నమోదైన వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పశువులకు రెండుసార్లు గాలికుంటు నివారణకు టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. జిల్లాలో గాలికుంటు టీకాలు ఈనెల 13వరకు అందిస్తామన్నారు. జిల్లాలో గొర్రెల రుణాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ప్రతీ లబ్ధిదారుడు ‘గొర్రెలను పెంచుకుంటామని, రుణాల ద్వారా వచ్చిన గొర్రెలను విక్రయిస్తే చర్యలు తీసుకోవాలని’ అధికారులకు హామీపత్రాలను అందించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యుడు మానుగొండ రాకేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



కామేపల్లిలో టీకాలు వేస్తున్న జేడీఏహెచ్ నరసింహులు

సంక్షిప్తం

సాంకేతిక నిపుణుల డైరీ అవిష్కరణ



డైరీ అవిష్కరిస్తున్న డీఆర్‌డీవో

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి2: జాతీయ ఉపాధిహామీ పథకంలో సాంకేతిక అంశాలతో కూడిన డైరీని అవిష్కరించడం అభినందనీయమని డీఆర్‌డీవో మురళీధర్‌రావు అన్నారు. మంగళవారం డీఆర్‌డీఏ కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ టెక్నికల్ అసిస్టెంట్ల సంఘం 2018 డైరీ, క్యాలెండర్‌ను ఆయన అవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందుమతి, ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మద్దాలి శ్రీనివాస్, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ రాము, ఉపాధ్యక్షుడు మెరుగు శ్రీనివాసరావు, ఏపీవోలు పాల్గొన్నారు.

న్యాయవాద ‘సంక్షేమసొసైటీ ఎన్నికల’ అభ్యర్థులకు గుర్తులు

ఖమ్మం లీగల్, జనవరి 2: ఈ నెల ఐదో తేదీన జరిగే న్యాయవాద సంక్షేమ సొసైటీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ మంగళవారం పూర్తైంది. నామినేషన్ల అనంతరం మొత్తం 23మంది పోటీలో ఉన్నారని, వారికి గుర్తులు కేటాయించినట్టు ఎన్నికల అధికారి వరప్రసాద్ తెలిపారు.

పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే..

పఠాన్ అమీర్‌ఖాన్, గోగుల బ్రహ్మయ్య, పాముల దానయ్య, తోకచిచ్చు హైమావతి, కొండపల్లి జగన్‌మోహన్‌రావు, మార్కపూడి కన్నాంబ, అనంత కోటేశ్వరరావు, చుంచుల మల్లికార్జునరావు, కంచర్ల నాగభూషణం, కాసర రాజశేఖర్‌రెడ్డి, జీజీ రామారావు, బారు రామయ్య, యడ్లపల్లి రమేష్, పిడతల రామ్మూర్తి, కోదాటి సరిత, వి.శ్రీనివాస చంద్రశేఖర్, నామవరపు శ్రీనివాసశర్మ, పసుపులేటి శ్రీనివాస్, పీవీఎస్ఎల్ఎన్ సుబ్రమణ్యం, దొబ్బల సురేష్, కొత్త వెంకటేశ్వరరావు, నోముల వెంకటేశ్వరరావు, ఇనపనూరి విశ్వేశ్వరరావు పోటీలో ఉన్నారు.

మిలియన్‌డాలర్ రౌండ్‌టేబుల్ సమావేశానికి లోడిగ వెంకన్న

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి2: అమెరికాలో జరిగే 125దేశాలు పాల్గొనే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి జీవితబీమా సంస్థలో పనిచేస్తున్న లోడిగ వెంకన్న ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అఖిలభారత యాదవమహాసభ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎల్ఐసీలో ఎనలేని కృషి చేసినందుకు వెంకన్న ఈ అవకాశం దక్కడం యాదవమహాసభకు గర్వకారణమని జిల్లా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, సింగాల భిక్షంయాదవ్ అన్నారు.

‘రాష్ట్ర ప్రభుత్వంపై ప్రత్యేక ఉద్యమం’

కామేపల్లి, జనవరి2: రాష్ట్ర ప్రభుత్వంపై ప్రత్యేక ఉద్యమం నిర్వహించనున్నట్లు టీమాస్ జిల్లా చైర్మన్ జ్వలిత అన్నారు. మండల కేంద్రంలో హుస్సేన్ అధ్యక్షతన మంగళవారం మండల టీమాస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల అమలులో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాసంఘాలు, సామాజిక కులసంఘాల నాయకులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్, నాయకులు బాదావత్ శ్రీను, భూక్య శ్రీను, బోడ మంగ్యాజీ నాయక్, దుగ్గి కృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జ్వలిత

‘ఏడో వేతన సిఫారసులు అమలు చేయాలి’

ఖమ్మం కలెక్టరేట్, జనవరి2: గ్రామీణ డాక్ సిబ్బంది, తపాల సిబ్బందికి ఏడో వేతన సిఫారసులను అమలుచేయాలని కేంద్ర కమ్యునికేషన్, రైల్వేశాఖ మంత్రి మనోజ్ సిన్హాకు రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో తపాలా ఉద్యోగుల తరపున రేణుకాచౌదరి కేంద్ర మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. ఇటీవల ఆమె ఖమ్మం వచ్చినప్పుడు నగరంలోని తపాల ఉద్యోగులు కలిసి సమస్యలను వివరించారు. ఈ నేపథ్యంలో ఆమె ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిశారు.



వినతిపత్రం అందిస్తున్న రేణుకాచౌదరి

‘ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు నిర్వహించాలి’

కామేపల్లి, జనవరి2: మండలంలోని ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు కృషిచేయాలని కామేపల్లి పీహెచ్‌సీ వైద్యుడు జితేందర్ అన్నారు. కామేపల్లి పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించిన ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలకు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గర్భిణికి ప్రభుత్వ వైద్యసేవలు అందించాలన్నారు.

గ్రామంలో ప్రజలకు పరిశుభ్రతపై సమగ్రంగా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో దూప్‌సింగ్ సీహెచ్‌వో జ్యోతి సుగుణశ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి పాఠశాలలో మధ్యాహ్న వర్కర్ల రగడ

కామేపల్లి, జనవరి2: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజన వర్కర్ల మధ్య మంగళవారం ఘర్షణ చోటుచేసుకుంది. పాఠశాల విద్యార్థులకు కామేపల్లి గ్రామంలోని మహాలక్ష్మి వీవో పరిధిలోని లావణ్య గ్రూప్ సభ్యులు మేదర లక్ష్మి, కామ వెంకమ్మ, బాయమ్మ కొన్ని సంవత్సరాల నుంచి భోజనం వండుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీకి వర్కర్ లక్ష్మికి మధ్య ఘర్షణ చోటుచేసుకోవటంతో హెచ్ఎం ఝాన్సీ వేరే మహిళలను వర్కర్‌లుగా నియమించింది. దీంతో మంగళవారం లక్ష్మి ఆందోళనకు దిగటంతో కామేపల్లి తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో విజయ, ఎంఈవో ప్రసాదరావు, ఆర్ వెంకన్న పాఠశాలలో విచారణ నిర్వహించి గ్రూప్ సభ్యులతో సమావేశం నిర్వహించి నూతన వర్కర్లను నియమించారు.

ఆటోల అడ్డాలపై ట్రాఫిక్ ఏసీపీ సమీక్ష

ఖమ్మం క్రైం, జనవరి2: నగరంలోని ఆటోల అడ్డాలపై ట్రాఫిక్ ఏసీపీ సదా నిరంజన్ మంగళవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ఇటీవల రోడ్డు నిబంధనలు అమలు చేస్తుండటంతో నగరంలో ఆటోలను నిలుపుదల సమస్య ఏర్పడింది. దీంతో ఆటో యూనియన్ల నేతలు ఏసీపీకి సమస్యను వివరించారు. ఆనంద్‌భవన్, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌తోపాటు పలు ప్రాంతాల్లోని ఆటోలను నిలిపే విషయంలో ఇబ్బందులను తెలియజేశారు. ఈ విషయమ్మై సానుకూలంగా స్పందించిన ఏసీపీ ఆటో స్టాండ్ల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

‘ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషిచేయాలి’

కామేపల్లి, జనవరి2: ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషిచేయాలని ఎంఈవో ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌లను, డైరీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘనాయులు కుమారస్వామి, సుధాకర్, జక్కుల వెంకటేశ్వర్లు, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

వస్రాంనాయక్ కుటుంబానికి మానుకొండ పరామర్శ

రఘునాథపాలెం జనవరి2: మండలంలోని మంచుకొండకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వస్రాంనాయక్ సోమవారం మృతిచెందాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం ఏఎంసీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ పరామర్శించారు. అలాగే మండలంలోని చిమ్మపుడి గ్రామంలో దశరథ యల్లయ్య(80) అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని మానుకొండ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానుకొండ వెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు మలీదు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కోటేరు వెంకటరెడ్డి, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కోటేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఉన్నారు.

కలెక్టర్‌కు పలువురి ‘నూతన’ శుభాకాంక్షలు

ఖమ్మం కలెక్టరేట్, జనవరి2: పలువురు ప్రముఖులు మంగళవారం కలెక్టర్ లోకేష్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైరా ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గ్రామరెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం (ట్రోవా) రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు కలెక్టర్ లోకేష్‌కుమార్, జేసీ వినయ్ కృష్ణారెడ్డి, ఆర్డీవో పూర్ణచంద్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట నాయకులు చీమల నాగేంద్రబాబు, బియ్యం నర్సింహారావు, భాస్కర్, తదితరులున్నారు. సమాచార శాఖ ఏపీఆర్వో వల్లోజి శ్రీనివాసరావు కూడా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





పుష్పగుచ్ఛం అందిస్తున్న వైరాఎమ్మెల్యే, తహసీల్దార్‌ల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తహసీల్దార్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ తహసీల్దార్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసీల్దార్లు అంకితభావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్సింహారావు, కోశాధికారి సైదులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె చంద్రశేఖర్, అర్బన్ తహసీల్దార్ శ్రీలత, తిరుమలాచారి, కలెక్టరేట్ ఏవో మదన్‌గోపాల్ పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

ఖమ్మంరూరల్, జనవరి 2: మండలంలోని పెద్దతండాలో అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం టీడీపీ మండల అధ్యక్షుడు బానోతు రెడ్యానాయక్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు భగవంతుడి పట్ల భక్తిశ్రద్ధలతో ఉండాలని తెలిపారు. నేటిసమాజంలో ప్రతి ఒక్కరు ఎదుటివారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. గ్రామ పెద్దలు పాప్యానాయక్, బానోతు వెంకన్న, కాకి శ్రీను పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్లు

- చివరిరోజు టీఆర్ఎస్, సీపీఎం దాఖలు
- 11న జక్కేపల్లి ఎంపీటీసీకి ఉప ఎన్నిక
- వేడెక్కిన ప్రచారం, చతుర్ముఖ పోటీ

కూసుమంచి, జనవరి 2: మండలంలోని జక్కేపల్లి ఉప ఎన్నికకు సంబంధించి మంగళవారం నామినేషన్ల ఘట్టం ముగిసింది. మంగళవారం అధికార టీఆర్ఎస్, సీపీఎం నుంచి అభ్యర్థులు మద్దతుదారులతో కలిసివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. టీఆర్ఎస్ అభ్యర్థిగా గత ఎన్నికలలో ఓటమిపాలైన బాణోతు వీరభద్రమ్మ నామినేషన్ దాఖలు చేశారు. సీడీసీ చైర్మన్ జూకూరి గోపాలరావు, జడ్పీటీసీ రామచంద్రు, ఎంపీపీ వెంకటరెడ్డి, సమన్వయసమితి కోఆర్డినేటర్ జొన్నలగడ్డ రవికుమార్, ఆత్మ జిల్లా డైరెక్టర్ వీరవెల్లి నాగేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కూరపాటి వేణు, ఇంటూరి శేఖర్, ఆసీఫ్‌పాష, మాదాసు ఉపేందర్‌రావు, అంజిరెడ్డి, రంజాన్ వెంట ఉన్నారు.



నామినేష

సీపీఎం నుంచి భారతి: సీపీఎం నుంచి బాణోతు భారతి నామినేషన్ దాఖలు చేశారు. ఈమె గతంలో మల్లేపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్‌గా పనిచేశారు. పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, జిల్లాకార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండిరమేష్, మండలకార్యదర్శి మల్సూరు, డివిజన్ నాయకులు రేల వెంకటరెడ్డి, షన్మతిరావు, గురుమూర్తి, గంగాధర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, రాజు, మల్లేపల్లి సర్పంచ్ రవి తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా భారీప్రదర్శన నిర్వహించారు.

చతుర్ముఖ పోటీ: జక్కేపల్లి ఎంపీటీసీ స్థానానికి చతుర్ముఖ పోటీ ఏర్పడింది. కాంగ్రెస్ నుంచి బోడ ఉపేంద్రమ్మ, టీడీపీ నుంచి బణోతు సక్కు, టీఆర్ఎస్ నుంచి బాణోతు వీరబద్రమ్మ, సీపీఎం నుంచి బాణోతు భారతి పోటీలో ఉన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గం కావడంతో పాటు జిల్లాలోనే ఈఒక్కస్థానానికి ఉప ఎన్నిక జరుగుతుండటంతో అన్ని రాజకీయాల దృష్టి జక్కేపల్లిపై



ర్యాలీగా సీపీఎం నాయకులు

పడింది. ఈస్థానం నుంచి గత ఎన్నికలలో బాణోతు బుజ్జి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందింది. ఆతర్వాత టీఆర్ఎస్‌లో చేరింది. ఇటీవల ఆమె మృతిచెందటంతో పోటీ అనివార్యమైంది. అన్ని పార్టీలు తమ అభ్యర్థులను బరిలోకి దించడంతో గెలిపించేందుకు ఉవ్విళ్లూరుతున్నాయి. సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు టీఆర్ఎస్‌ను ఓడించి తమ ఉనికిని కాపాడుకోవాలని భావిస్తున్నాయి. మంత్రి నియోజకవర్గం కావడంతో టీఆర్ఎస్ మండల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అన్ని పార్టీలకు ఈఎన్నిక సవాల్‌గా మారింది.

తిరుపతిరావు కమిటీ సిఫారసులు దారుణం



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల పెంపు సిఫార్సుల కోసం ప్రభుత్వం నియమించిన తిరుపతిరావు కమిటీ చేసిన సిఫార్సులు ఆమోద యోగ్యం కావని, తిరుపతిరావు కమిటీ ఫీజుల పెంపుపై ప్రభుత్వానికి చేసిన సిఫార్సులు అత్యంత దారుణంగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ధ్వజమెత్తారు. కమిటీ సిఫార్సులపై మంగళవారం ఆంధ్రజ్యోతి ప్రజాగళం నిర్వహించింది.

-నేలకొండపల్లి

ప్రజాగళం

కేజీటుపీజీ ఉచిత విద్య ఏమైంది?



పెద్ది జగన్నాధం, టీపీటీఎఫ్

కేజీటూపీజీ వరకు ఉచిత విద్యనందిస్తామన్న ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల పెంపు ప్రతిపాదనలు తేవటం, అందుకు కమిటీని నియమించటం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. విద్యను కార్పొరేటీకరణ చేసేదానిలో ఇది కూడా ప్రభుత్వం కుట్రగానే భావించాల్సి ఉంది.. ప్రైవేటు కన్నా ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. అసలు కమిటీని నియమించటమే తప్పు. ఫీజుల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం.

ఫీజులు ఇంకా పెంపా..!



చిత్తూరి పుష్కర్‌కుమార్, విద్యార్థి తండ్రి

ప్రైవేటు బడుల్లో ఇప్పటికే ఫీజులు దారుణంగా వసూలు చేస్తున్నారు. ఇంకా ఫీజుల పెంపు అంటే సహించరాని విషయం. తిరుపతిరావు కమిటీ సిఫార్సులు అత్యంత దారుణంగా ఉన్నాయి. తల్లిదండ్రుల గోసను పట్టించుకోకుండానే, విద్యాశాఖ ఫీజుల పెంపునకు ప్రైవేటు పాఠశాలలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటం విచారకరం. ఫీజుల పెంపు అంగీకరించం.

ఫీజుల నియంత్రణ ఏది?



షేక్.మీరా, విద్యార్థి తండ్రి

ఫీజుల పెంపు అంటేనే కళ్లు తిరుగుతున్నాయ్..పులిమీద పుట్రలా తిరుపతిరావు కమిటీ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు పెంచుకోవచ్చంటూ సిఫార్సు చేయటం దారుణంగా ఉంది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాల్సింది పోయి, ఫీజులను పెంచుకోవచ్చంటూ సిఫార్సు చేయటం విద్యార్థుల తల్లిదండ్రులకు మింగుడుపడని విషయమన్నారు.

కార్పొరేట్ పాఠశాలల్లో నియంత్రించాలి



నెల్లూరి వీరబాబు, కరస్పాండెంట్, నేలకొండపల్లి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు ప్రభుత్వం నిర్ధేశించిన వాటి కంటే చాలా తక్కువగా ఉన్నాయి. పాఠశాలల మధ్య పోటీ తత్వంతో గ్రామీణ ప్రాంతాల్లో చాలా తక్కువగా వసూలు చేస్తున్నాం. తిరుపతిరావు కమిటీ చేసిన ఫీజుల పెంపులాంటి ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించకుండా, అమలు చేయకుండా నిలిపివేయాలి.

విజేతలకు బహుమతుల అందజేత

చెర్వుమాధారం(నేలకొండపల్లి), జనవరి 2: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చెర్వుమాధారంలో చెర్వుమాధారంలో నిర్వహించిన మండల స్థాయి ఆటలపోటీలు మంగళవారం ముగిసాయి. విజేతలకు పోలీస్‌శాఖలో పనిచేస్తున్న తేజావత్ వడ్డె కిషోర్, వార్డు సభ్యుడు షేక్.మౌలాలీలు మంగళవారం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుమతులు అందచేశారు. కబడ్డీలో ప్రథమ బహుమతిని చెర్వుమాధారానికి చెందిన అంకమ్మ యూత్ గెలుచుకుంది. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతిని గ్రామానికే చెందిన స్వాతి గెలుచుకుంది. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

వాసవీయన్లు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

- వాసవీక్లబ్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు తాడిపత్రి

నేలకొండపల్లి,జనవరి 2: వాసవీయన్లు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు తాడిపత్రి వెంకటరావు పిలుపునిచ్చారు. వాసవీక్లబ్ జిల్లా కేబినెట్ ప్రమాణస్వీకారోత్సవంలో తాడిపత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతిక్లబ్‌కు రూ.ఐదువేల విలువైన నోటుపుస్తకాలు అందచేయాలన్నారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యదర్శిగా కొదుమూరి జగన్నాధం, కోశాధికారి రేగూరి హనుమంతరావు, అసిస్టెంట్ గవర్నర్ కడివెండి శ్రీనివాస్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలేసి, ర్యాలీగా ఆర్యవైశ్యులు వాసవీభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గెల్లా కృష్ణవేణి, మదన్‌మోహన్, జగదీష్, దోసపాటి చంద్రశేఖర్, కొత్తా రాణి, కనమర్లపూడి పుష్పలత, రేగూరి వాసవి, రేగూరి హనుమంతరావు, ఈగా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ

తిరుమలాయపాలెం జనవరి 2: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం ఎంపీపీ అశోక్, ఎంపీడీవో వెంకటపతిరాజు, ఎంఈవో సత్యానారాయణ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.వీరభద్రం, మక్తాల వెంకటేశ్వర్లు, ఏవీ నాగేశ్వరరావు, కమ్మకోమటి నాగేశ్వరావు, ఆర్.అనుమతిదేవి, బిక్షం, నిర్మల, రమణారెడ్డి, సునిల్, వాణిశ్రీ, కిరణ్, వసంతరాణి పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ..

రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీని, కేలండర్‌ను మంగళవారం ఎంపీపీ అశోక్, ఎంపీడీవో వెంకటపతిరాజు, ఎంఈవో సత్యానారాయణ ఆవిష్కరించారు. సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. ఉప్పలయ్య, ఎం. రవికుమార్ మాట్లాడుతు సీపీఎస్‌విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు పి.రవికుమార్, బి.కేశ్యా, లీలా,జయశ్రీ, వెంకటేశ్వరరెడ్డి, షమ, రామారావు, మక్బూల్‌అలీ, విజయలక్ష్మి, అనిత, నాగరాజు, ప్రశాంత్ రుబీనా తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ..

పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం ఎంఆర్‌సీ భవన్‌లో ఆవిష్కరించారు. ఎంపీడీవో వెంకటపతిరాజు, ఎంపీపీ అశోక్, ఎంఈవో సత్యానారాయణ ఆవిష్కరించారు. సంఘంజిల్లా కార్యదర్శులు ఎస్.రమణరావు, బండి రామారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు టీశ్రీశ్రీరావు, టి.సుదర్శన్, ఎం.సత్యనారాయణరెడ్డి, రవి, వెంకన్న, భారతి సైదులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కూసుమంచి, జనవరి 2: నూతన సంవత్సరం పురస్కరించుకుని ఉపాధ్యాయసంఘాల ఆధ్వర్యంలో డైరీలు క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో విద్యాచందన, ఎంఈవో రామాచారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టీపీటీఎఫ్ అధ్యక్షులు నర్సింహారావు, కార్యదర్శి రాంకోటి, పీఆర్‌టీయూ అధ్యక్షులు నాగేవ్వరరావు, ప్రధానకార్యదర్శి ఆంజనేయులు, రాష్ట్రకార్యదర్శి వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, ప్రధానకార్యదర్శి ఎం.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కళలను కాపాడాలి: టీమాస్ ఫోరం

తిరుమలాయపాలెం జనవరి 2: కళలను అంతరించిపోకుండా వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉదని టీమాస్ జిల్లా చైర్‌పర్సన్ డి.జ్వలిత అన్నారు. సోమవారం రాత్రి తిరుమలాయపాలెంలో చేగువేరా యూత్ ఆధ్వర్యంలో జానపద సాంస్కృతిక ఉత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతు జానపద కళలను కాపాడాలని , శ్రమించి వ్రాసిన కవిత్వంలోనే పాటపడుతుందన్నారు. ఈసందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్యను ఘనంగా సన్మానించారు. రామయ్యనుఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కోటి మొక్కలు నాటిన రామయ్య అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సర్వయ్య, టీమాస్ జిల్లా టీమాస్ జిల్లా కన్వీనర్ యర్రాశ్రీకాంత్, నాయకుడు జనార్ధనాచారి, కొమ్ముశ్రీను, మండల నాయకులు కె.స్వామి, ఎం.దుర్గాప్రసాద్, బి.రాములు, కొమ్ము రాజేష్, సలీం, మనోజ్, విజయ్, గోపి, వెంకటేష్ పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న జ్వలిత, వనజీవి, ఎస్ఐ

'సీపీఎస్ విధానం రద్దుచేయాలి'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

తిరుమలాయపాలెం జనవరి 2: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏడున గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను మంగళవారం తిరుమలాయపాలెంలో ఎంపీపీ అశోక్, ఎంపీడీవో వెంకటపతిరాజు, ఎంఈవో సత్యనారాయణ ఆవిష్కరించారు. సీపీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానంను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌సీపీఎస్‌యు ఉద్యోగ సంఘం నాయకులు మన్నేగురుమూర్తి, సామినేని రాంప్రసాద్, కిరణ్‌కుమార్, జిల్లాబాద్యులు ఎస్.రమణారావు, వంకటరామిరెడ్డి, డి.రాములు, కె.నాగేశ్వరరావు, ఏవీ నాగేశ్వరరావు,టి.సుదర్శన్, వీరభద్రం, టి.శ్రీనివాస్, వహీదాసుల్తానా,సుధీర్, వెంకటనిర్మల, మీరాకుమారి, చైతన్య, వీరబాబు, ప్రతిభ, సతీష్, రవితదితరులు పాల్గొన్నారు.